REG No' M. 2185

REG. No. N 45

The First Telgu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H E H The Nizam's Dominions, (Hyderabad Dn)

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు - దక్కను

GOLKONDA PATRIKA.

సంపుటము ౫ | ప్రమోదూతనామ సంవత్సర జ్యేష్ఠ శు॥ ౧౫ బుధవారము 11-6-30 | సంచిక ౧౦

స్వదేశీయ వస్తువులు

[చిత్ర గుప్తుడు]

స్వదేశీ అభిమానమే దేశాభిమానము. ఉత్త మాటలతో స్వరాజ్యము లభింపదు. ప్రతి దేశాభిమానియు స్వదేశీ యభిమానిగా నుండవలెను. ఈ స్వదేశీ విషయములో మనము మన ఏలికలైన ఇంగ్లీషువారి నుండియే గుణపాఠము నేర్చుకొనవలెను. ఇంగ్లీషువారియందు సద్గుణములలో శతాంశము మనలో నుండిన మనము శీఘ్రముగ స్వరాజ్యము లభించి యుండును. వారు సర్వ సర్వం సహా చక్రవర్తులగుటకు కారణము లు నాలుగు.

౧. స్వదేశాభిమానము (Patriotism)
౨. పట్టుదల (perseverance)
౩. శిక్షణము (descipline)
౪. ఐకమత్యము (unity)

ఈ నాలుగు గుణములు మనలో పూజ్యము కావున నే బానిసలము. ప్రతి పాఠకుడును ఈ నాలుగు గుణములను సర్వ మననము చేయవలెను. చేసి అలవాటు చేసికొనవలెను. ఇప్పుడు నేను మొదటి గుణమగు స్వదేశీ విషయమును గురించియే వ్రాయుచున్నాను.

సుమారు ౧౨౦ సంవత్సరముల క్రిందటనే ఇంగ్లాండులో విదేశీ వస్త్రములపై ధరింపరాదని పన్ను విధించుచేయ మొదలు పెట్టిరి. అందుచేత ఆంగ్లదేశములో స్వదేశీ ప్రచారమెక్కువయ్యెను. ఆ కాలమునుండియే యింగ్లీషువారు తమ వస్తువులనే విశేషముగా వలంబించసాగిరి. తమదేశపు వస్తువులు బాగుగా లేకుండినను మోటుగా నుండినను వారు వానిపై ప్రేమ వదలరైరి, ఇదియే యభిమాన లక్షణము.

౧౯౨౦ లోనే ఆగష్టు మాసమున కొందరు మహాత్మా గాంధీగారితో స్వదేశీ బట్టలు మోటువియు, ఖరీదెక్కువనియు చెప్పిరి. అప్పుడు వా రిచ్చిన జవాబు ఇది "మోటైనను ముతకైనను మన యింటి వస్తువు వదల ప్రేమగా నుండవలెను. హోటలులోని పంచభక్ష్య పరమాన్నముల కన్న మన యింటిలోని పచ్చడి [ఊరగాయ] చాలగా నుండునా లేదా ఆలోచించుడు" ఎంతచక్కగా చెప్పినారు. ఎట్టి యుపమానము మాపించినారో మన మహాత్ముడు!

ఈ రెండు మూడు మాసములనుండి మన దేశములో గడబిడలు జరుగుచున్నవి. మహాసభలు జరుగుచున్నవి. వాస్తవముగా మన దేశములో విదేశ వస్త్ర బహిష్కారము జరుగుచున్నదని విని యుందురు. ఈ గొలుసు పదివేల బహిష్కారమునకే యింగ్లాండులోను, జర్మని, జపాను, ఫ్రాన్సు దేశములలోను [మిల్లులు] నేత యంత్రములు విశేషముగా మూయబడినవి. మిల్లు యజమానులును, లక్షల కొలది కూలీలును సగము కొంపలు కూలి పోవుచున్నారు. మొన్ననే బహిష్కారమునకు జర్మనీ యందున్న ౨౦ మైళ్ల దూరమునుండి పోయినట్టి కొన్ని వర్తకవారు తయారు చేసి మ్యాంచెస్టరు నగరముపై కార్పొరేషను వ్రాసి యుండిరి. "మన రాట ౨౦౦౦ మైళ్ల దూరము పోయెనో" అని పరికాలేని బాధగా [ఉండుచున్న] వచించి యుండిరి.

ఈ కథ యెట్లున్నను, ఇంగ్లీషువారికి స్వదేశాభిమానము మెండు, అని చెప్పియుంటిని కదా! మన దేశములో జనులు వస్త్ర బహిష్కారము [స్వదేశాభిమానము] రెండును కావలసినవి.

ఏమంటారా? చెప్పు తిరిగి ఇంగ్లీషు పరిశ్రమలు తమ పోకడలకు ఇంగ్లీషువారిని తమ వస్త్రములనే తమ పరిశ్రమలకే కొనవలెనని అని ప్రతిరోజు ముఖ్యముగా ప్రార్థించి యున్నారు. ఇంతే కాక శ్రీ రాణి మేరి సార్వభౌమిణి ప్రతి రోజు తమ దేశపు వస్త్రములనే ధరించి యుండుటను ప్రోత్సహించుచున్నది, తమ దేశ వస్త్రములనే ప్రోత్సహింపవలెనని యింగ్లాండులోని స్త్రీలు స్వదేశీ వస్త్రధారణ జర్మ్యాలు మొదలగు ఏర్పాటు చేసెను. ఇట్లు మన పరిపాలకుల దేశములో దేశాభిమానము ప్రకటింపబడు చున్నది.

ఇక మన కథ యెట్లున్నదో చూతము. మనలో దేశాభిమానము మాత్రిగా లేదు. సేనాకు విశ్రమించి చూచినచో యింటిలోనికి పోయి యొకనితో మాట్లాడిన గదిలోనే యీ క్రింది వస్తువులుండెను.

౧. విదేశీ అద్దము
౨. జపాను సబ్బుపెట్టె
౩. అందులో యింగ్లీషు పైటుకోసాసబ్బు.
౪. బట్టలకై యింగ్లీషు నల్లరేటుసబ్బు.
౫. ఇంకొక ప్రక్క యింగ్లీషువారి లిప్టను తేయాకు డబ్బా
౬. అమెరికా దేశపు ఫ్లెటు దీపము.
౭. దానికై జర్మను చిమ్నీ.
౮. అమెరికా దేశపు నాజీకాయ పెట్టె (Dealwood)
౯. జర్మను కత్తెర
౧౦. వాటమ్మేర్ పాంకేటు కలము దానికి ఇంగ్లీషు సిరా
౧౧. చేతిలో విజయ [ఇంగ్లీషు] సిగరెట్టు
౧౨. దాని వంటించుటకు స్వీడను విస్ఫా పెట్టె
౧౩. మా స్నేహితుని శరీరముపై గ్లాస్గో మల్లు తువాలా.
౧౪. దానికి జర్మను గుండీలు.
౧౫. చేతిపై వేసుకొనుటకు గడియారము.
౧౬. ధోవతి [౧౨౦ కౌంటు నంబరు ఇంగ్లీషు మల్లుబట్ట] ఇట్టి వింతను నుండెను. కుడకు స్వదేశీ తేలిన యున్నచో యిది యింట్లో కోట్ల [ఖద్దరు కలాసీ] చేసే సి ఐ డీ పోలీసువారి కందు దాక చక్కదుతో చూడగా విది కోపర మయ్యెను.

౧. నెల్లూరు క్రాఫు నూనె [సూజా]
౨. కొట్టుటకు నూటలుకులు (Coat stand)
౩. భూమదాను [కప్పుపడిగె]
౪. బట్టలు ఆరవేసి కొనుటకై యొక మూలవ కట్టిన పీమ్మరాడు

యివి తప్ప నా కింకేవియు స్వదేశీగా గోచరించుటలేదు.

ఈ పైవి వరుసగా నూపినాను. పాఠకులారా! ప్రతివారును విది చదివిన తర్వాత తమ యింటిలోని ప్రతి వస్తువును పరీక్షించి చూచుకొనుడు. యీది మీరు దేశసేవ యొంతవరకు చేసినారో లెక్కించుకొనుడు. ప్రతి సంవత్సరము మనము యీ "పోటుకు" యెంత ఖర్చు పెట్టుచున్నామో చూపించెదను. ప్రతి సంవత్సరము మన దేశములోనికి ఈ క్రింది విధముగా [దిగుమతులు] సరకులు వచ్చి ఖర్చు అగుచున్నవి. అనగా మన మెంత ద్రవ్యము విదేశీయుల కిచ్చుచున్నాము.

బట్టలు	౬౦ కోట్ల రూపాయలు
ఇనుము, ఉక్కు, ఇత్తడి మున్నగు లోహములు	౨౩ కోట్ల ౬౪ లక్షలు
చక్కెర	౧౯ కోట్ల ౧౮ లక్షలు
మిషనులు	౧౩ ,, ౫౦ ,,
నూనెలు కిరసనాయిలు పెట్రోలు	౭ ,, ౭౯ ,,
మోటారులు పెకళ్లు	౬ ,, ౫౦ ,,
నూలు బట్టలు	౪ ,, ౫౦ ,,
బ్రాండీ మున్నగు మత్తు వస్తువులు	౩ ,, ౫౩ ,,
పట్టు	౩ ,, ౫౦ ,,
కాగితములు	౩ ,, ౭ ,,
సిగరెట్లు	౨ ,, ౫౮ ,,
అద్దము	౨ ,, ౫౦ ,,
రంగులు	౨ ,, ౧౩ ,,
ఉప్పు	౧ ,, ౫౨ ,,
అగ్గిపెట్టెలు	౭౫ ,,

ఇవి గాక యింకను మనము పండ్లు, ఫలములు, బిస్కట్లు, చక్కెరగుండు బొమ్మలు, చీరలు, కూజాలు, బూట్లు, పోటోలు, టోపీలు, ఎన్నని చూపించ వలెను. సర్వవస్తువులను లక్షల కొలదిగా తెప్పించు చున్నాము. పైన్ చూపించిన పట్టీ కోట్ల సంఖ్యగల వస్తువులే చూపించినాను. లక్షల విలువగల వాని చూపించలేదు.

మన దేశము వ్యవసాయ దేశమైయుండి, కల్పవృక్షపు దేశమనియు నందరు చెప్పుటచే మనకు తిండి పదార్థము లన్నియు మన దేశములోనే లభింపవలసి యుండెను. కాని మన కర్మమెట్టిదనిన మన మేమ్చుకట్లుగా పుట్టినారు. ఏలన మనము బిస్కట్లు, పెప్పరు మెంటులు, జామ్‌పండ్లు (Preserved Fruits) ఓట్లు [గంజిపట్ట్యాలు] మొద విదేశములనుండి తెప్పించుచున్నాము. వీటిలో రుచిలేదు పచిలేదు. చెడ్డు తినుటచే పీనిపలన లాభము.

ఇక మన కర్తవ్య మేమో విచారించవలెను. నిజముగా మనము దేశభక్తి చూపించవలెనని యభిప్రాయమైనంత మట్టుకు విదేశీ వస్తువుల కొనుట విడిచి పెట్టవలెను. మనము విడుచుటయే ప్రధానము కాదు. చదువురాని మన సోదరులకు కూడ ఈ పాఠము నేర్పవలెను. ఇది చాల ముఖ్యము. మన సోదరులు దుకాణములకు పోయి వస్త్రము బట్టలు కొందురు. వారు స్వదేశీ బట్టల వడిగిన మార్వాడీలు వారికి గ్లాస్గో మిల్లుల చూపించి యిదే స్వదేశీ అనవచ్చును. కావున వారికి స్వదేశీయనగా అహమ్మదాబాదులోనో షోలాపూరులోనో బొంబాయిలోనో తయారైన బట్టలు ఫలానివని చూపించుచు యలవాటు చేయించవలెను. ఖద్దరు బట్టలు ధరించుట శ్రేష్ఠము. అదిలేనిచో కనీసము స్వదేశీ బట్టలైనను కట్టవలెను. మన రాష్ట్రములో నాందేడు, ఔరంగాబాదు, సికింద్రాబాదు మున్నగు స్థలములలో బట్టలు తయారగుచున్నవి. మరియు షోలాపూరు అహమ్మదాబాదు బొంబాయి కాన్పూరు మున్నగు పట్టణములలోను బట్టలు తయారగుచున్నవి. మీరు అందరును ఏ బట్టలనే కొనవలెనని వర్తకులకు చెప్పి తెప్పించు మందుము.

[illegible] మన శాస్త్రములో [illegible] వస్తువ్యాపారముల వృద్ధి చేయుటకు [illegible] వ్యాపార ప్రోత్సాహము (ప్రొటెక్షన్) [illegible] యున్నది. [illegible] కొనుటకు యిష్టపడుచున్నారు. [illegible] చేయునప్పుడు [illegible] ఓరంగల్ జిల్లాలో మంచి [illegible] చిల్లర బట్టలను తివాసీలను [illegible] చేయుచున్నది. కావున మన ప్రభుత్వము వారి ఆఫీసులకు [illegible] మనము మన స్వదేశి వస్తువులనే వాడవలెను అని. [illegible] మన ప్రభుత్వము వారి [illegible] కొరకు [illegible] స్వదేశిసరుకు [illegible] మన నాగరికులు సబ్బులు వాడుట [illegible] పూర్వకాలము నుండియు, [illegible] సుగంధ ద్రవ్యములతో [illegible] అది [illegible] శరీరము పై [illegible] కలిగించు పదార్థముతో కూడిన సబ్బులను వాడుటయే [illegible] నాగరికత [illegible] మన నాగరికులు [illegible] సబ్బులను మానిగా హైదరాబాదు సబ్బులుగాని, [illegible] సబ్బులుగాని, బొంబాయిలోని గాద్రేజ సబ్బులు (Godrej) గాని కొనవలెను. ఈ గాద్రేజ సబ్బులను తయారు చేయువారు గాద్రేజ [illegible] ౧౯౨౦ సంవత్సరము [illegible] స్వరాజ్య నిధికి [illegible] యిచ్చియుండిరి. [illegible] సబ్బులు వాడుట [illegible] మనకు [illegible] వాడుచున్నాను హైదరాబాదులో గాద్రేజ నంబరు ౨ (Godrej No2) సబ్బు [illegible] అన్ని [illegible] చూపించి [illegible] సానుభూతి చూపవలెనని ప్రార్థించు చున్నాను.

దిన్షా అండు కో

౧౮౭౭ లో స్థాపించిన బొంబాయి

[illegible] ఎందుకు [illegible] ఆరోగ్యము [illegible] విచారించుడు. [illegible] మందులు [illegible] అధికమైన పని యగును

ప్రతిజిల్లాలో [illegible] కావలయును.

Dinshaw & Co. Bombay.

కౌళ్లు కుబూలియ్యతులు

[illegible] కౌళ్లు కబూలియ్యతులు [illegible] గోల్కొండ ప్రెస్, హైదరాబాదు దక్కన్.

జాబులు

మా రా. శ్రీ గోలకొండ పత్రిక ఎడిటరు గారికి

అయ్యా! తమ గోలకొండపత్రిక [illegible] లో [illegible] కొంతమంది విద్యార్థులకు వేతనము [illegible] ఉమాపతిరావు [illegible] విద్యార్థి [illegible] కొంతమంది [illegible] కల్పించే [illegible] ఉమాపతిరావు [illegible] ప్రకటించుచున్నాను.

మరియు [illegible] ఉమాపతిరావు [illegible] పత్రికకు ఉత్తరము [illegible] అట్టి [illegible] ప్రకటించకుందురు గాక

తా ౩ అమర్దాద్ ఫ ౧౩౩౯

రామచంద్రరావు [illegible]

[illegible]

[illegible] ఉమాపతిరావు [illegible] కలిగించినది [illegible]

గో. పం

* * *

హైదరాబాదులోని సర్వాధికార సుత్తాలు [Manopoly]

ఒక 'హైదరాబాది' ఇట్లు వ్రాయుచున్నారు. పూర్వము హైదరాబాదునందు [illegible] సర్వాధికార సుత్తాలు Manolpolies [illegible] ఇతర [illegible] ఇట్టి సుత్తాలు [illegible] ఎక్కడను లేవు.

ఈ సుత్తాలుగాక హైదరాబాదులోని [illegible] Drainageworp జరుగుపనికి [illegible] సర్వాధికార సుత్తాలుగా [illegible] తెలియుచున్నది.

* * *

దేశబంధు పత్రిక

నాలుగు సంవత్సరములనుండియు [illegible] పత్రికగా ప్రచురింపబడుచున్న దేశబంధువనే [illegible] నాలుగు సంవత్సరములు పూర్తి [illegible] సంవత్సర [illegible] ప్రోత్సహించుటచే [illegible] ప్రభుత్వమువారి [illegible] దేశబంధువు [illegible] ప్రకటింపబడును [illegible] ప్రార్థన

సంవత్సరచందా [illegible] మాత్రమే

దేశబంధు పత్రికా సంపాదకుడు.

రెడ్డి జనసంఘ విద్యార్థి వేతనములు

మదరాసు

బీదరెడ్డి విద్యార్థులకు [౧౯౩౦-౩౧] సంవత్సరమునకు విద్యార్థి వేతనము లివ్వబడును. ఈ విషయమును యుక్తి కుర్నూలు కమిటీవారు జూలై నెల ఆఖరున పరిష్కరించెదరు. కావున బీదరెడ్డి విద్యార్థు లందరును జూలై నెల ౧౦ వ తేదిలోగ తమ అప్లికేషన్లు పంపుకొన వలసినది. అప్లికేషన్ ఫారములు రెడ్డి జనసంఘ కార్యదర్శియగు కోటిరెడ్డిగారి వద్ద దొరకును.

ముఖ్యముగ గమనింప వలసిన విషయము

చిత్తూరుజిల్లా హైస్కూలులో చదువు అబ్రాహ్మణ పిల్లలకును, కొందరు ఉన్నత పాఠశాల (High school) చదువు బాలికలకును తప్పమరి ఇతర ఉన్నత పాఠశాల బాలురకును, మాధ్యమిక పాఠశాల బాలురకు విద్యార్థి వేతనములు దొరకుట చాలదుర్లభము. కళాశాల విద్యార్థులకును, యంత్రవిద్య (Technical courses exceptlaw నేర్చుకొనువారికి మాత్రమేయివ్వబడు విద్యార్థి వేతనము లివ్వబడు చున్నవి. విద్యార్థి వేతనముల కావలయునన్న వారు వారి అప్లికేషన్ ఫారం వెంబడి వారు బీదవారైనట్లు సర్టిఫికేట్లను కూడ పంప వలయును. పూర్వము విద్యార్థి వేతనములను బడయువారుకూడ వారి విద్యార్థి వేతనముల తిరిగి అప్లికేషన్ ఫారముల బంపి జారీచేసికొన వలయును.

ఇట్లు
కే. కోటిరెడ్డి
బారిష్టర్ ఎట్ లా
యమ్. యల్. సి. కడప

శ్రీరామదుర్గ కంపెనీ బళ్లారి

క్యాంపు మహబూబునగరు (నిజాం)

మా స్వంతశాల (జంగ్ మేలా లో

ప్రథమప్రదర్శనము ౧౨ జూన్ ౧౯౩౦ లేక అమర్దాద్ ౧౩౩౯ గురువారం

విక్రమశశికళ

ముఖ్యపాత్రధారులు

విక్రమార్కుడు వి. లక్ష్మీబాయి. శశికళ వి. నీలవేణిబాయి గారు
కాళికేతు వి. వెంకోబరావుగారు విష్ణుశర్మ వి. రాఘవరావు గారు

ద్వితీయ ప్రదర్శనము, "ప్రహ్లాద" ౧౪ జూన్ ౧౯౩౦ ౯ అమర్దాదు ౧౯౩౦ శనివారము

హిరణ్యకశ్యప వి. వెంకోబరావు గారు లీలావతి వి. లక్ష్మీబాయి
ప్రహ్లాద 1 పద్మాబాయి 2 నీలవేణిబాయి నారద వి. వి. రాఘవరావు

పై ఆటలుగాక పెక్కు ఆంధ్ర నాటకములు ప్రదర్శించబడును

[illegible] చమత్కారము

కామిక్ (హాస్యము) [illegible] (ఛాయెపాటు)

శాస్త్రీయ [illegible] (నాట్యము) అతి [illegible] [వి. నీలవేణిబాయి]

టిక్కెటు ధరలు రు. 2.0.0 1.0.0 0.8.0 0.4.0 ణా.

వి. వెంకోబరావు
ప్రొప్రైటర్

విదేశ వార్తలు

ఫిలిప్పైన్ దీవులు

ఫిలిప్పైను దీవులవారికి సంపూర్ణ స్వాతంత్ర్యము నివ్వవలయునని అమెరికావారు కృషి సల్పుచున్నట్లు తెలియుచున్నది.

డా॥ టాగూరుగారి యభిప్రాయము

యంత్రనిర్మిత చట్టములా? మానవత్వము నొకింత గమనింపవలెను

లండన్ నగరమునందు విశ్వవిద్యాలయము వారి కోత్సవ సందర్భమున మహాకవి డాక్టరు రవీంద్రనాథ టాగోరుగారు భారత పరిస్థితులను గురించి ఉపన్యసించుచు నిట్లనిరి.

ప్రపంచమునకు మా జాతీయము శ్రేష్ఠమైనది యని బలపరింపలేను కాన్నాను. మా జాతియందున్న మానవత్వము నాకు మిక్కిలి విశ్వాసము కలదు. భారతదేశమునందు నిర్భీతి స్వేచ్ఛ సంపాద్యమగుట కాయితమందుయము మీచే రాజ ప్రతినిధి గారు యుక్తములను ఆంగ్లేయుల యందొకరు వలెను. అవనా మానవత్వము చూడవలెను. కాని యేమి లాభము. భారత ప్రభుత్వమెంత దిక్కు. యంత్రములు అందు వ్యక్తి గళములు కంపనకోశ మున్నట్లు తోచుచున్నది. యంత్రనిర్మిత చట్టములకు అర్థమవక పాలిత జాతీయులు నిర్జీవపదార్థము లట్లు అణగిపడి యుండుట వలనదని అది అభ్యసించుటకు ఫలిత మును సూచించుచుండును కాని, యిప్పుడు గతించిన దినములు ఇరువురు కలిసియున్న అనుభవమూ యాపదలవలన పూర్వము వలె ఫలిత ములను మరల చక్కగ గ్రహించెదము. గాంధిగారు అనుభవజ్ఞుని తాను నైత మానవుడేయని నిరూపించుటకు కనునిండ దుఃఖమని సూచించిరి. ఇంగ్లండు భారత దేశముల పరస్పరాధార పర సేవానువృత్తిచే నుండవలెను. మాకు పాశ్చాత్య ప్రాంతముల వలన గుణత యేమి యును కనపడదేదన నగును, ఏలనగా మేము గుణత గ్రహింపలేకుండుటచే కారణము, కావున యీ పరస్పరాధార విశేషములను పొందుటకే మేము స్వాతంత్ర్యము నవలంబింప దలచుచున్నారము. పాశ్చాత్యులు ఆసియా ఖండ మున వసు విజ్ఞాన ప్రబోధమును గావించిరి. అది యెంతయు సత్యము. కావున అట్టి మహా ఋషులకు మా స్వాగతము.

దాని దానితో పాటు స్వార్థపరులై పరుల సత్యమును అన్యథా వినియోగించుట నిరంతరము ఉదకది నిగ్రహమై నరోత్తముల్లో నున్నవి.

వేదాంత యోగారవములకు పాల్పడియే యున్నప్పుడు పాశ్చాత్య ఖండముల యందలి నాగరిక విశేషములను మేము గ్రహించి యావదీయ గలుగుదుము. కావున అవసరమైన పరిస్థితులను ప్రాచ్య ప్రకృతి ప్రాంతముల శిల్పము స్పష్టకారకమగు జీవితము నందు మార్గ మందవలెను. కాని నిర్మాణకారకము యంత్రములందు కాదు.

ప్రతిష్ఠా ప్రముఖుల వ్యక్తి యభిప్రాయము మేము విమర్శింపజాలము. వారికి మానవుల యందు దక్షిణమార్గము లేకపోలేదు. అట్టి మహాత్ముల యొక్క అంతరంగము నంతి ప్రాచ్య ప్రతిష్ఠ భావము లే దనుట శోచనీయము.

ప్రధాన మంత్రిగారి సందేశము

సామ్రాజ్య దినము

మే 24 వ తేదీ సామ్రాజ్య దినమని ఆనాడు బ్రిటిషు సామ్రాజ్య ప్రధాన మంత్రి గారగు రామ్సే మెక్డోనాల్డుగారు సామ్రాజ్యాభివృద్ధిని గూర్చి సూచించుచు లండనులో నేటి సామ్రాజ్య స్థితిని వ్యక్తము చేసిరి. ఈ సామ్రాజ్య విశేషము మనకు తెల్పి తామే గౌరవమునకై వారలకు జాతులకు బ్రిటిషువారే సంరక్షకులుగా నుండవలెను స్పష్ట ప్రకటించిరి. దీనిలో యీ సామ్రాజ్యము సహకారమే సాధ్య

మగు నందురు. అట్టి పరిస్థితులు దినదిన పాలనావశమునందే జాతి శాశ్వత సామ్రాజ్యముగా కలదని సూచించిరి. కొందరకు మరింత వివరము వలన నన్ను జారుడు చేసిన మేము వ్యక్తము పొందుట, ప్రకృతి విశేష ము వలన నిర్ణయము. అయినను వారికి స్వపరిపాలనము గర్భస్థానము. ఈ విషయము మనదేశ శుభమున ప్రపంచ కల్యాణము సాధారణమని యున్నది. కావున సహకారముతో సత్యాగ్రహ మార్గమును పాటించవలయును. ఈ సామ్రాజ్యమున కెంతటి ఖ్యాతి తెచ్చినవారు వారి కొరకై భావాలే ప్రపంచమున పరిస్థితులపై సత్యాగ్రహ పరిణామములను పొందుచున్నది చెప్పుటకు తగునట్లు ప్రవర్తింప వలసియున్నది. కేవలము నిరంతర మందరిని సామ్రాజ్యములవలెనే యగును, బ్రిటిషు సామ్రాజ్యము నిర్వహింపవలసిన కార్య భారము విశేషముగ కలదు. కావున ప్రస్తుత జీవనమును పాడుకొనుటకు కాక భవిష్యత్కర్తవ్యము నకు అనుగుణమగు ధర్మము నవలంబించి రాజకీయ ప్రబోధము గలిగిన వారిని మనకన్న తక్కువ నాగరికత కలవారిని సంరక్షించి యాభివృద్ధి నొందజేయుటయే మనకార్యము. వారి క్షేమము కొరకే మనము ప్రయత్నించుచు న్నామని వారికి నమ్మకము కలుగజేయవలెను. మరియు సమానముగ స్వేచ్ఛతో సామ్రాజ్యమున భాగస్థులుగ నుండునట్లు చేయుటకే మనము ప్రయత్నించుచున్నా మనుట వారికి నచ్చ జెప్పవలెను.

డా॥ బెసెంటుగారు

అధినివేశ స్వాతంత్ర్య మత్యవసరము

పార్లమెంటులో ఉపన్యాసము

భారత సమస్యను గురించి డాక్టరు బిసెంటుగారు లండను నగరములో కొంత మంది సమావేశములో పార్లమెంటు సభ్యుల యెదుట ౯ వ తేదీ నుపన్యసించిరి. ఉపన్యాసమున బ్రిటిషు పరిపాలనము వలన భారత దేశమునందలి ప్రాచీన సంపదలన్నియు నశించి పోయినవనియు ప్రజలకు దారిద్ర్యము సంప్రాప్తించెననియు విద్యావ్యాప్తి చేయనందున విస్తార వ్యాప్తి నొందిన యాగ్రహము కలిగినదనియు వక్కాణించిరి. విద్యాలయములు కొన్ని మనవారియందు బ్రిటిషు భాగములందున్న స్వాతంత్ర్య సంస్థానములయందు బాగుగ నున్నవని చెప్పిరి.

కాని వచ్చిన యీ లా మహా రాజా గారి మొదలగు కొందరు చెప్పుచున్న చేరములు నిజమే యగుచున్న యెడల ఆ మహా జాతి సంస్థానములందు జరుగుచుండిన ఏ లాభము లేదని పల్కిరి.

కాంగ్రెసు వారు విసిగిపోయిరి. స్వతంత్ర తీర్మానము చేసిరి. కాని స్వాతంత్ర్య విధానమును చేకూర్చ వారు సరిగ్గా తలపడవలసిన సమయము వచ్చిన యిప్పుడే యిది అభినందింప గలదు. అధినివేశ స్వాతంత్ర్యము వెంటనే భారత దేశమునకు సంతృప్తి కలిగింపవలెనని నేను విశ్వసించుచున్నాను. కాంగ్రెసు వారి యుద్యమము బ్రిటిషు వారికి హాని కలిగించునదని యెంచినయెడల హెచ్చరిక గాని చేయరాదు. మహా సంగ్రామము సమయమున నిశ్చలముగ నుండిన క్లిష్ట దశను సంకుచిత చేసికొని భారత వర్షము కు గావలసిన సహాయమునకై నిర్బంధింప బడుట వలన భారతీయులు యోగ్యతను కనబరచిరి. కాని యిప్పుడు ఏల గతించు విపరీత మయ్యెను. భావి జరుగు నీ సంగ్రామము నందయిన భారతీయుల కట్టి ప్రోత్సాహము లేదు. గా నుండిన ఇండియా యిప్పుడు పంచనాయిని చెప్పవలయును. ఇప్పుడు దేశమునందున్న కోపమును మనోక్లేశమును నే నెప్పుడు భారత దేశమునందు చూడలేదని చెప్పుచు ప్రపంచము నందలి నాగరికత యంతయు బ్రిటిషు భారత ప్రభుత్వముల యొక్క మనుగడ మీద ఆధార పడియుండుట చేత నట్టి పరిస్థితులు ప్రబలియుండుట యెంతయు చింతింపదగిన యంశము. స్వయంనిర్ణయాధికారమును భారత దేశమునకు నిరాకరించుచు నిప్పుడు చేసెడి యుద్యమముగా నాశనము బ్రిటిషువారి పరువునకే యంతయు నశించుచున్నది. కాని వలననే పూర్వమేమి మున్న

ఆంధ్రదేశవార్తలు

"ఏలూరు సారా దుకాణము వద్ద పికెటింగు చేయు ౧౭ గురు వాలంటీర్ల అరెస్టులు"

ఏలూరు కల్లు, సారా దుకాణములవద్ద చక్కగా పికెటింగు జరుగుచున్నది. ౭ వ తేదీ రాత్రి గం ౯½ లకు సారాదుకాణములవద్ద పికెటింగుచేయు ౧ బండి సూర్యనారాయణరావు, ౨. మల్లవల్లి కేశవరెడ్డి, ౩ వస్త్యాల సత్యనారాయణ, ౪, ముదునూరి రామకృష్ణశాస్త్రి ౫, పసుపులేటి సత్యనారాయణ ౬, పునీతి సీతారామయ్య ౭, సీతాల భద్రాచలం ౮, భావర్యాడ సీతారామరాజు ౯, దాసరి అంజనేయులు ౧౦, పసుపులేటి సత్యనారాయణ ౧౧ నిడిమిడు వెంకటేశ్వరరావు ౧౨, తెలమాటి నాగభూషణం ౧౩, కొమ్మిరెడ్డి చిన అంజనేయులు, ౧౪. వెలసాని రామిసెట్టిగారలను ౧౩ కె౯-౨, ౧౪ సెక్షను క్రింద అరెస్టుచేసి వీరిలో ౧, ౨, ౩, ౧౦, ౧౧, లకు ౬ మాసములు కఠినశిక్ష, ౩ మాసములు విడిశిక్ష, మిగిలినవారికి ౫ మాసముల నోకి విడిశిక్ష విధించిరి

ఏలూరు నాయకుల అరెస్టులు

౭ వ తేదీని పశ్చిమ గోదావరి జిల్లా సత్యాగ్రహ నాయకులు కొమ్మిరెడ్డి సత్యనారాయణమూర్తి, కొమ్మిరెడ్డి సూర్యనారాయణ, గుండుమళ్ల యాచార్యులు, మంగలంపల్లి చంద్రశేఖరరావుగార్లను పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు సంఘ అధిపతులును భోగరాజు పీర వెంకయ్యగారి ఫీముల్ కోల రైలుస్టేషనులో నున్నారని ౧౩౦ సెక్షను క్రింద అరెస్టుచేసి ౧ ౭½ విడిశిక్ష విధించిరి

పశ్చిమగోదావరి జిల్లాలో తాటిగెలలు నరికినందుకు శిక్ష

ఏలూరు తాలూకాలో కొవ్వలివారి గూడెము గ్రామమునందు కాంగ్రెసు వాలంటీరులు ౧ భోగరాజు శేషరంజు, ౨. మాకంటి సీతారామరాజు ౩, దడపట్ల మాణిక్యాలరావుగార్లు తాటిగెలలు నరికినందుకు ది ౩౦ ౬ ౩౦ వ తేదీని అరెస్టుచేసి కలెక్టరు ఆఫీసునకు తీసుకొనివెళ్లి వీరికి సం ౧½ ము కఠినశిక్ష, రు ౫౦౦ లు జరిమానా లేక జరిమానా లేని ౨ సం॥ లు కఠినశిక్ష విధించిరి. జరిమానా నిరాకరించినందున ౨ సం॥ లు కఠినశిక్షకే యుంచవలసెను.

లేని మహా సంకటము ప్రభుత్వము వారి కీనాడు కల్పించుచున్నది. కావున నింకను తరుణము మించిపోవుటకు ముందే బాధ్యతగల వారందరును జాగ్రత్త నవలంబింప వలయును లేకపోయిన యెడల స్వపరిపాలన మియ్యని కారణము గ్రేటబ్రిటను సామ్రాజ్యము భారతవర్షమును కోల్పోవ వలసి వచ్చును. అని గట్టిగ నుడివిరి

అధ్యక్షుని వచనము

సభకు అధ్యక్షులుగా నుండిన పీటకు లీమను గారు పార్లమెంటులోనున్న భారత పక్షాభిమానులు అందరు సాధ్యమయినంత త్వరితముగా భారత వర్షమునకు అధినివేశ స్వాతంత్ర్యము నొసంగు నేర్పాటులను చేయుటకు దృఢ నిశ్చయులమయి యున్నామని పల్కిరి

పరిపాలన విధానము

అధినివేశ ప్రతిపత్తియే

గమ్యస్థానము బెన్నుగారు

నమ్మబల్కుట

సామ్రాజ్య పత్రికా సమావేశమున ప్రధాన మంత్రిగారగు రామ్సే మెక్డొనాల్డు గారు ప్రతినిధులకు స్వాగతము చెప్పిరి. పత్రికలు రాజ్య తంత్రి చేతలను వ్యక్తిత్వమును గోలుపోవక సమాకార విధానము నవలంబింపవలెను. కార్యమున సహకారముగ వర్తింపవలెను. సామ్రాజ్యమునందొక జాతిని సంరక్షించుటయేకాక లేమ జాతి వ్యక్తిత్వమును గూడ సంరక్షింప కోవలెయును. ఈ కార్యమేలయా మహా సమావేశమున నిర్వహింపవలసినదని యుద్బోధించిరి

షోలాపూరు యుద్ధశాసన సత్యాగ్రహము

సత్యాగ్రహుల అనుభవములు

గోంకాయి, జానూ ౨ షోలాపూరులో జాతీయ పతాకములో మార్గములు కాపలాకాయు చుండ తిరుగుచుండగా పోయిన సత్యాగ్రహులు ముగ్గురు తిరిగి బొంబాయికివచ్చి మిలిటరీ వారితోను పోలీసువారితోను తమకు కలిగిన అనుభవముల గూర్చి యిట్లు చెప్పిరి —

కాశీనాధు విశ్వనాధు దేశాయిగారు యిట్లనిరి — నేను ౨౦ వ తేదీన షోలాపూరు పోయినని రైలు ప్లాటుఫారము మీదనే పెట్టెం దగ్గర సార్జంట్లు పోలీసువారు నన్ను ముట్టడించిరి. నేను జాతీయపతాకము బూని బయటకు పోయితిని. పోలీసువారు నన్నుపట్టి మిలిటరీ బసకు గొంపోయిరి. నేను బ్రాహ్మణుడనని ఎరింగి మాంసపు ముక్కను తెచ్చి తినుమనిరి. నేను నిరాకరింపగ తలవిరక్కినట్లు కొట్టిరి. నాకు తెలిసి చెప్పించి మహాత్ముని నిందింపగోరిరి. నేను నిరాకరించితిని. నన్ను తిరిగికొట్టి ఒక సార్జంటు జాగ్రత్త ఉన్మిక్షుపైచేసి నన్ను రైలు స్టేషనుకు గొంపోయి పూనాకు పోవుటకై రైలులో బలవంతముగ వదలిరి.

కాశీరాం ఎల్లంగారు యిట్లు చెప్పిరి — నేను ౨౦ వ తేదీన షోలాపూరులో దిగితిని స్టేషన్ వెలుపలకు రాగానే ౨౦౩౧ నెంబరు సార్జెంటు ఒంటా యుద్ధపడెను. నేను నిరాకరింపగా ముగ్గురువచ్చి నన్ను పట్టిరి. నేను జండా దించలేను. వారు వచ్చి కత్తులతో పొడిచి చేతులపై కొట్టిరి. జండా తీసుకొనిరి. పిదప మిలిటరీ బసకు గొంపోయి వస్త్రములేని తొడపై ౨౦ బెత్తదెబ్బలు కొట్టి తిరిగి సత్యాగ్రహము నెరపెదవాయని ప్రశ్నించిరి. బ్రతికి యున్నంతవరకు మానననిరి. ఒక దేశీయోద్యోగి వచ్చి ధైర్యముగనుండుము నీవింతవరకు చేసిన మంచి పని చేయగలవు. విడిచిపొమ్మనెను. కాని మాటలవలన ప్రయోజనములేదని తోచి తిరిగి బాగుగ కొట్టిరి. స్టేషనుకు గొంపోయి పూనాకు పోవుటకై రైలులో త్రోసిరి.

మస్సురుద్దీన్ గారిట్లు చెప్పుచున్నారు — నేను షోలాపూరుకు ౨౦ వ తేది సాయంకాలము పోయితిని. పోలీసువారు నన్ను లాఠీలతో గొట్టి మిలిటరీ మకాముకు గొంపోయి మరల కొట్టి మహాత్ముని నిందించినచో విడచెదమనిరి. నేను నిరాకరించితిని. మరల కొట్టి కిక్కటముతో కాల్చిరి రైలుకు తెచ్చి పూనాకుపోయెడి మద్రాసు మెయిలులో పడవేసిరి

గుడివాడలో

పోలీసు ఉద్యోగులు సాయుధులగు కొందరు జవానులతో అంగలూరుకేగి పై యూన్యనా రాయణగారు ఇంటివద్ద నుండియుండగా అరెస్టు చేసి మరొక పట్టణమునకేగి గరిత ఖద్దరు చూపుచు యుక్తగవులను లాగించి, పాటకం బాపుటా కరువులను విరిచి బావుటాను చించి తగులబెట్టి, ప్రజానమూహముపై లాఠీలతో ఎముకలు విరుగ గొట్టిరి.

అటనుండి గుడ్లవల్లేరుకేగి కంటబడిన జాతీయపతాకముల నెల్ల చించి తగులబెట్టి ప్రజలను లాఠీలతో కొట్టిరి. సాయంకాలమునకు బందరు చేరిరి.

పెల్లభసేని గ్రామస్థులకు తిరిగి నుదికొండరనుకు అనాడు ఒక మైలు గాయములు తగిలినవి.

లాఠీ దెబ్బలు

నరసరావుపేట కొందరు వాలంటీరులు ఉప్పును తెచ్చుటకు సముద్రతీరమునకు పోవుచుండగా పోలీసువారు వారిని నటకోటించి లాఠీలతో చావగొట్టి వెనుకకు మరలించిరి. అనేకులు స్పృహతప్పి పడిపోయిరి.

గోలకొండ పత్రిక

ప్రమాదీచ నామ సంవత్సర జ్యేష్ఠ శు ౧౫

బుధవారము

సర్వాధికార గుత్తాలు

[Monopolies]

మన అదృష్ట వశమున రాష్ట్రమునందు కిరాయికు నడచు మోటర్ల విషయమై కొన్ని జిల్లాల యందు సర్వాధికార గుత్తాలున్నవి వీని వలన ప్రజలకు గలుగు కష్ట నష్టము లిన్ని యని చెప్పుట బహుకష్టము అట్టి గుత్తాలకు తీసికొన్న కంపెనీ వారు ప్రయాణికుల సౌకర్యముకై ఏమాత్రము ఆలోచింపరు వారు ముఖ్యముగా వారి లాభమును మాత్రమే చూచుకొనియెదరు అందుల్కై వారు పోటీ లేనందుచే మైలు కిరాయి అత్యధికముగా పుచ్చుకొనియెదరు. ఇట్లు తీసికొన కూడదని సర్కారువారిచే యేర్పరుపబడిన చట్టములేనిమూలను లేవు. పైగా కొన్ని స్థలములందు రాకపోకలు [Traffic] ఎక్కువగా నుండును. అట్టి చోట్ల మోటారువారు ఎవరెక్కువ పైకమునిచ్చిన వారినిమాత్రమే తీసికొనిపోయెదరు. లే. ఎవరు మంచి సిఫారసును దెచ్చిన వారిని తీసికొనిపోయెదరు. ఇందుచే ఎక్కువ పైకమును కర్చుపెట్టలేనట్టియు. మంచి సిఫారసును తేలేనట్టి బీదవారి కష్టములు వినువారెవరు. ఇట్టి గుత్తాలు లేనిచో ఇట్టి కష్టము లెన్నియో ఇప్పటికే నామావశిష్టములై పోయియుండెడివి. ఈ కష్టములన్నిటిని కొంతవరకు శ్రీయుత నవాబ హైదర్ నవాజు జంగు బహదూరు [illegible] సప్త[illegible]గారు తమ కరీంనగరం జిల్లా ప్రవాసాంతమున ఈ పత్రిక మూలమునకే వెల్లడించిరి. అందుచే నైన ఈ గుత్తాలను తీసివేయుదురని యనుకొంటిమి.

కాని ఇప్పుడివిగాక ఇంకా వేరేపనులకునూ గుత్తాలున్నవని తెలియజేయుటకు చాల విచారపడుచున్నాము. ఈ విషయమై ఒక హైదరాబాదు మాతుల్కా వ్రాసినారు. దానిని ఈ సంచికయందే వేరొకస్థలమందు ప్రచురించి యున్నాము. పూర్వము నీటివసతుల నేర్పాటు జేయు పనులకై [Water works] ఈ సర్వాధికార గుత్తాలుండెనట. అందుచే ఆకంపెనీ వారు లేకపోటి లేనందువలన ప్రజల పైకము నింతవరకు నెంతనష్టపరిచి రో చెప్పుటవసరము లేకుండా లంటుండ ఇప్పుడు హైదరాబాదులోని మురికి కాలువల విషయమై జరుగు పనులకు [Drainage works] కూడ నిట్టి గుత్తాలకే నిచ్చెదరట. ఇంకను ఎవరెవరెట్టి కరిగి పవలో బడవలసియున్నదో దేవునికెరుక. ఇట్లు గుత్తాలకిచ్చిన పోటీ లేనందుచే బీదప్రజల పైకమును కంపెనీలవారు నిర్దేతుకముగ నపహరించెదరు. అందుచే సర్కారువారికి కూడ తగునష్టమే కలుగును. కనుక తక్షణమే బాబె హుకుమత్ వారు ఇట్టి సర్వాధికార గుత్తాల [Monopolies] నన్నిటిని రద్దుచేసి బీదప్రజల కష్టములను మాన్పెదరని నమ్ముచున్నాము.

(హెచ్ - యస్ యల్ సి)

[H. S L. C]

పరీక్షలు

ఈ సంవత్సరమునందు మదరాసు విశ్వవిద్యాలయము వారు హెచ్. యస్ యల్. సి. పరీక్షయందు ద్వితీయ తరగతియందు నుత్తీర్ణు లగుటకు దేశీయభాష [Vernaculars] లందును ఇంగ్లీషునందును నూటికి నలువది మార్కులు రావలయునని నిబంధన యేర్పరచినట్లు తెలియుచున్నది అందుచే మదరాసు యస్ యస్ యల్ సి పరీక్షకు కూర్చున్నవారిలో నూటికి పదునొకండు మందియే పరీక్షయందు నుత్తీర్ణులైరి దానివలన తగు సంచలనము కలుగుటచే అక్కడ మాడరేటర్ బోర్డు నొకదాని నిర్మించి వారు నూటికి ౩౦ మంది పరీక్షయందు కృతార్థులగునట్లు చేసిరి అందుచే పిల్లల కష్టములు కొంతవరకు కడతేరినవనియే చెప్పవలెను. తక్షణమే అక్కడి నేటివు మెంబరులు అక్కడి యూనివర్సిటీ సెనేటు వారి [illegible] చేసి ముప్పదిమూడు వచ్చినచో ద్వితీయ తరగతియందు నుత్తీర్ణులగుటకు నూటికి ౩౫ మార్కులు వచ్చిన చాలునని అకెడెమిక్ కౌన్సిలువారికి సిఫారసు చేసిరి. వారును ఇంక ముందు జరుగబోవు సభలో అట్లే చేసెదరని నమ్ముచున్నాము.

ఈ ఉత్తరువు ప్రకారము మన రాష్ట్రములోని హెచ్ యస్ యల్ సి. పరీక్షయందు సుమారు నూటికి ౧౬ మంది మాత్రమే ద్వితీయ తరగతియందు నుత్తీర్ణులైరి. వారిని ఉస్మానియా విశ్వవిద్యాలయమువారు తమ యూనివర్సిటీలో చేర్చుకొనినప్పటికి మదరాసు విశ్వవిద్యాలయము ప్రకారము వారు పరీక్షయందు తప్పిపోయినట్లే యగును. అందుచే చాలమంది విద్యార్థులు ఈ సంవత్సరము పరీక్షయందు తప్పిపోయిరనియే చెప్పవచ్చును కాబట్టి తక్షణమే ఇక్కడ కూడ నొక మాడరేషన్ బోర్డును పెట్టి ఇంకకొందరిని నన కృతార్థుల జేయుదురని నమ్ముచున్నాము.

వైదికబృంద సమావేశము

జటప్రోలు సంస్థానములో పండితుల చర్చ

శారదా బిల్లుపై ధ్వజమెత్తుట

తుదకువారు విలాస శారద గారిని అపహాస్యము చేయుట!

నేను కొల్లాపురం శ్రీ శ్రీ జగన్నాధరావుగారి వివాహమున కరిగియుంటిని అల్లాడి రామశాస్త్రిగారి గృహమందు సందుముక్తకంఠముగ శాస్త్రీయ చింతల రామశాస్త్రిగారు ఉపన్యసించుచుండిరి. ఆసభయందు సామాన్యముగ ఆహూతా నాహూతాగత పండితులందరును చేరియుండిరి.

సారాంశము తెల్పెదన,

మన పండిత మండలి యంతయు సమావేశమగుటకు మధ్యరాష్ట్ర సంస్థానములయందు త్వరలో కారణములు లేకపోవుటచేతను ప్రధమమునకే రాగల విపత్తునకు తగు యుక్తమైన ప్రతిక్రియ జేయుట యుక్తమైయుండుటను మున్ముందుగనే మన జీవనసూత్రముల నిర్ధారించుకొనుట మనవిధి, అగు యుపోద్ఘాతమున సభ ప్రారంభింపబడెను

దేశమునందంతటను ఎప్పుడో వివ్యాప్తమైయున్నగాంచిన బాల్యవివాహ నిషేధ శాసనము మన హైదరాబాదు రాజ్యమందున "శారదాబిల్లు" అను పేరుతో మనపైకూడ దాడిపడలి రానున్నదట అనాచారులగు నవయువకుల సంఖ్య అధికమగుటచేతను, మిక్కిలి గుబులును మనముపన్యసించి ప్రజలయందు సంచలనము గలిగించలేక పోవుటచేతను, మనకీబిల్లు సమ్మతము లేకున్న సెలక్టునబడినమాటయే కావున మనము రజస్వలానంతర వివాహములు చేయవలసి వచ్చినచో ధర్మశాస్త్రప్రకారం వధూవరులకును దాతలకును వారియందిష్టప్రాయశ్చిత్తములు విధించి వివాహములు జరిపించవలయును ఇట్లు ఏదో మహోపద్రవముండగనే ఖండవల్లి నృసింహశాస్త్రిగారు తమ యభిప్రాయమును వెలిపుచ్చుచూ ప్రాయశ్చిత్తము బ్రాహ్మణేతరులకేగాని బ్రాహ్మణులకు వైద్య నిషిద్ధమనియు శారదాబిల్లు సంస్థానములందు మాత్రము రాకుండ చేయవలయునని అనిరి. నుదుటివిన్నా చంద్రశేఖరశాస్త్రి రామశాస్త్రి రామసుబ్బాశాస్త్రి మొదలైనవారు ఋతుమతియైన కన్యల సర్వ ప్రాయశ్చిత్తకరణము సకల బ్రాహ్మణులకు స్వల్ప ప్రాయశ్చిత్తమే ధర్మశాస్త్రము విధించియున్నదను నిర్ణయమునకు వచ్చి ఋతుదర్శనమునకు తగిన ప్రాయశ్చిత్తములు జర్పించి వివాహములు జరుపవలయునని వెల్లడించిరి. ఈ సభయందు మరికొందరు శారద కలియుగమున బ్రాహ్మణాచార నాశనమునకై పుట్టినది. ఈమెవలన లోకమంతటను దుర్భిక్షము దాపురించుచున్నది కావున ఈమెయొక్క ప్రయత్నము లోకమునందు వ్యాపించకుండ నుండుటకు నవగ్రహ జపములు సంధ్యావందనములతో మూడు రోజులు ఆచరించెదమని అందరి యంగీకారమును గైకొన్నారు. శ్లోకములు చదువరించినారు. నేనా సభయందు పాల్గొనకూడ దనుకొన్నను ఒక్కమారుగ విషాదాశ్చర్యములు పెనంగొని రెండు మాటలు పలికితిని,

అవధానులుగారూ, శారదపురుషుడా స్త్రీయా? యను జ్ఞానము తమకు లేనపుడు అతనిచే లోకోపకారముగ తన జీవితమంతయు ధారబోసి పాసుచేయించిన బిల్లు సారాంశము మీకెటుల గుర్తగును, అతిబాల్యవివాహములు మన దేశమునందు వెలసిన కుటుంబముల నిర్మూలనము చేసినదో అతను వ్రాసిన ఒక్క వ్యాసమైన తాము తిలకించితిరా! వారు చూపిన ధర్మశాస్త్ర ప్రమాణములను గమనించితిరా? మనమెప్పుడును కూపకూర్మము జవలెనే యుండువారము కాని దేశములో జరుగుచుండు మనకవసరములు తెలుపు [illegible] సభా తీర్మానములును [illegible] నింతయే అని నుడివిన వెంటనే నలుమూలలనుండి శాలువలు బిగించుకొని ఏకగ్రీవముగ నీవు వైయాకరణుడవయిన వాడవు. అతని యందు ప్రయోగించిన అకారాంత స్త్రీలింగ శారదా శబ్దమునకు అర్థము చెప్పుమని కోలాహలము సభయందు బయలు దేరెను. నాకపరిమితాశ్చర్యముచే నవ్వు నాపుకొనలేక సభ వీడి వచ్చితిని. నా యభిప్రాయమును ఆ సభయందలి రామసుబ్బారాయుడు కొల్లాపురం హెడ్‌మాస్టర్ (Head-master) గారును పిఠాపురం పండితుడు జయంత రామనాథ శాస్త్రిగారును అంగీకరించినటుల నాకు తోచెను.

(విలేఖరి)

హిందూ దేశ వార్తలు

షై సాహెబుగారు

పంజాబు జమీందారుల నివేదికకు ఇచ్చిన ప్రత్యుత్తరము

పంజాబులోని మహమ్మదీయ జమీందారు ... మందిని నవాబు సర్ ... గారి యధ్యక్షత క్రింద రాజ ప్రతినిధిగారికి ఇచ్చిన నివేదికకు ఇచ్చిన ప్రత్యుత్తరము ... ప్రత్యుత్తరమిచ్చిరి.

భారత దేశమునకు శ్రేయస్కరమగు ... రెండు విషయములు ముఖ్యములు ... బ్రిటిషు భారతీయ ... పరస్పర విశ్వాసముతో కూడిన సహకారము ... రెండవది సుస్థిరమయియున్న ప్రభుత్వపు అధికారము ... రక్షణను నిలువవలయును.

ఈ రెండు విషయములను ప్రస్తుత రాజ్యాంగ సంస్కరణోద్యమము చాల వ్యతిరేకముగనున్నది. కావున నేను ప్రభుత్వమువారు దానిని ప్రతిఘటించుట తప్పని సరియైనది.

కాని ఈ ... విషయము ... రాజకీయ సంస్కరణములయందు ... భారతదేశమునందుండు ... వారు, తమ ... బ్రిటిషు సామ్రాజ్యము ... కాని ... వారిని ... వారందరును తమ ... మార్గము ... యుండవలెను.

సముకాలికాళి ప్రాయము

మహాత్ముని అరెస్టు

ప్రకృతి ఘోష

మహాత్ముని అరెస్టు కాగానే భూకంపము ... మహాత్ముని ... బలిష్ట ... గవర్నమెంటు ... ప్రకృతి ద్వారా ... విశ్వాసము ... ఆకాశము ... మహాత్ముని ... సంబంధము ... లేదు.

(వర్తమాని)

విదేశవస్తు బహిష్కారము

బొంబాయి వర్తక సంఘముల నానుభూతి

బొంబాయి, ... విదేశవస్త్ర బహిష్కరణమును తీవ్రముగా కొనసాగించుటకు బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘము వారు వివిధ వాణిజ్య సంఘముల వారిని సమావేశ పరచి సభ గావించిరి.

బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘ ... అధ్యక్షత వహించిరి. విదేశవస్తు బహిష్కరణమును, ... సంఘముల ... ఉద్దేశ్యము ... తెను, ... బహిష్కరణ ... కాంగ్రెసు ... సంఘములవారి ... కాంగ్రెసు ... సంఘముల ... బహిష్కరణము ... కాంగ్రెసు ... విదేశ ... సంఘములవారు ... కాంగ్రెసు వారికి ... సంఘములు ... విస్పష్టముగా తెలిపిరి.

తరువాత ... సంఘములను పంపిణీ చేసి ... సంఘములు ... కాంగ్రెసు బహిష్కరణ ... ఇప్పటికి ... అపు ... ఈ సంఘము ... విచారణ ప్రారంభమగును.

ఈ క్రింది సంఘములు సభలో నుండెను.

[౧] బొంబాయి ముద్రణాలయాధి కారుల సంఘము [౨] బొంబాయి ... సంఘము [౩] ... బట్టల వర్తకుల [౪] ... [౫] ... సంఘము [౬] ... వర్తకుల సంఘము [౭] ... సంఘము [౮] ... వర్తకుల సంఘము [౯] ... సంఘము [౧౦] మహారాష్ట్ర వాణిజ్య సంఘము [౧౧] ... వర్తకుల సంఘము [౧౨] ... సంఘము [౧౩] ... సంఘము [౧౪] ... సంఘము [౧౫] ఖాదీ బండారు [౧౬] ... వర్తకుల సంఘము [౧౭] ... వర్తకుల సంఘము [౧౮] ... సంఘము [౧౯] ... సంఘము [౨౦] హిందుస్థాన్ ... వర్తకుల సంఘము [౨౧] ... వర్తకుల సంఘము

ఇంకా యితర సంఘములు కూడ సభలో పాల్గొనెను.

నిర్బంధితులపై లాటీలు

౧౩ గురికి గట్టిదెబ్బలు

మరల దర్శనపై దాడి

రెండు దళములు [౨౦౦౦౦] వాలంటీరులు ౩ వ తేదీని ఉప్పుడి శిబిరమునుండి బయలుదేరి దర్శన కోటారులపై దాడి సలుపబోయిరి. ఈ ... దళములను పోలీసువారు రాని లాటీలతో కొట్టిరి. దెబ్బలు తిని ... వారిని ... తీసికొని పోయిరి.

వార్లి నిర్బంధితులపై లాటీలు

౧౩ గురికి గట్టిదెబ్బలు

వార్లి జైలులో నిర్బంధితులయి యున్న సత్యాగ్రహులు ఆహారము ... నిరాకరించుటకు ప్రయత్నము చేసినందున పోలీసువారు నిర్బంధితులపై లాటీ ప్రయోగము గావించిరి. అందులో ౧౩ గురికి గట్టిదెబ్బలు తగిలెను ... పడిపోయిరి.

ఈ సంగతి ... తేదీ ... మేరకు ... కొందరు ... వారి ... కలకటరు ... ఈ సంగతి తెలిసి ... స్త్రీలు కొందరు సత్యాగ్రహము చేసి ... పోలీసువారు ... స్త్రీలను ... కొట్టిరి.

మిలిటరీవారు వచ్చుట

పోలీసువారు ... లాటీలను ప్రయోగించిరి ౧౩ గురికి గట్టి దెబ్బలు తగిలెను. అందు కొందరు స్మృతి తప్పి పడిపోయిరి ... వారిని తొలగ రమ్మని ... పంపించిరి ... కాంగ్రెసు ... వారిలో ... అపాయములో నున్నారు.

కలకటరుగారు గవర్నరుగారితో సంప్రతించుట

... కలకటరుగారు ... బొంబాయి గవర్నరుగారిని ... పరిస్థితులను గూర్చి ... తెలిపి మాట్లాడిరి.

బిరుద విసర్జనము

... బిరుదు ... బొంబాయి ... బిరుదును విసర్జించినట్లు ... పోలీసువారు ... సత్యాగ్రహులపై ... తెలిపిరి.

దర్శనదాడి వివరములు

... ౧౦౦ మంది వాలంటీరులను ... దర్శనలో ... పోలీసువారు లాటీలతో వారిని నిరోధించిరి.

దేవరు నటరాజను స్వామి మాటలు

అప్పుడు ... కొందరు పోలీసు ఉద్యోగులును ఇచ్చి ... బదులుగా ... వారిని ... కాని ... వచ్చి ... తెలిపిరి.

వామన ముకదము గారిని

ఇబ్బంది పరచుట

తరువాత ... వామన ముకదము గారి ... దళము వాలంటీరులను నడిపించుకొని వచ్చి ఉంటారని శిబిరము దగ్గర విడిచిరి. కాని వామనుని మాత్రము వారి స్వాధీనమున నే యుంచిరి. అటుట వామన ముకదము గారిని పోలీసువారు కొట్టిరని ... వారిని ... వామనుగారిని ... తీసుకొని పోయిరి.

రెండవ దళము గతి

రెండవ దళమును గూడ పోలీసువారు ... కాని కొందరు వాలంటీరులు మాత్రము ... పోలీసు ఉద్యోగులు ... దగ్గరకు వచ్చి వారిని ... కొందరు వాలంటీరులను ... లాటీలను ప్రయోగించిరి ... వాలంటీరులను ... ఉప్పుడి శిబిరము ... కొట్టిరి.

గుజ్రాతు కోతులు

ఈ లోగా ఉప్పుడికి ... పోయిన ... దళమువారు ... గుజ్రాతు కోతులు ... ఉప్పుడి గ్రామములోనికి వారిని ... రి.

పొలిసీమలలో అల్లరులు

ప్రాంతములలో విమాన ప్రచారము

పొలిసీమ ప్రాంతములయందు కొంత కాలమునుండి ... తీవ్ర తరముగ నున్నది. అందువలన ప్రాంతములలో ... ప్రాంతములయందు ... ప్రాంతమునుండి ... గ్రామముల వారు ... ప్రాంతములు ... చేయుచున్నారు.

గత ... తేదీనాడు ప్రాంతములు ప్రాంతములు తమ ... గంటలలో గ్రామ ... ప్రభుత్వము ... సందేశములు పంపిరి. కాని ... తేదీనాడు ... గ్రామములు ... ప్రాంతములు ... చేసెను.

హాజిగారిపై విమానములు పెడలుట

... మహమ్మదుగారి ... ప్రాంతములకు ... ఆ గ్రామములనుండి ... వారి ... విమానములు ... ప్రయోగించెను.

పోలీసు ఔట్పోస్టు కాల్చివేయబడుట

పొలిసీమపోలీసువారు ... గ్రామములో ... పోలీసు ... ప్రాంతములో ... తపాలా ... పోలీసు ... గ్రామములలో ... తిరిగెను. ... గ్రామములోని ... కొందరను అరెస్టు చేసిరి.

ఆఫ్రిడీ విజృంభణము

గత నెల ౨౯వ తేదీ నాడు ౧౫౦ మంది ఆఫ్రిడీలు కవాజూరీ మయిదానమునకు సమీపము నందు పోలీసు పారిపేత కోటలో పోలీసు తుపాకులతో కాల్చిరి. ఈ కొలారంభమున వారి మూలబలము ౫౦ వేలమంది రక్షణార్థము కోరుట పెనకరించి పెషావరునకు ౧౫ మైళ్ళ దూరమున మకాము చేసి పెషావరుపై దండెత్తు విషయమును గురించి తీవ్రతరముగా చర్చించిరి. కాని అందులో గల ప్రతి తూలాభిప్రాయము లేదయున్నందుని వారు నిలిచిపోయిరి తీవ్రవాదము గలవారు సేనలు జయమో అపజయమో చూడ ప్రశ్నలో ఆది తిరువాత సంగతి కాని ముందు దాడి వెడలుటయే కర్తవ్యమని విజృంభించి యున్నారు.

బందిపోటు

పెషావరునకు దక్షిణమున ౧౫ మైళ్ళదూరము లోనున్న ఆదేజి యను గ్రామమున మొన్న రాత్రి యొక్క సిక్కు వర్తకుని యింట దొంగలు పడి ముగ్గురు పురుషులను ఒక వృద్ధపనితను చంపి మరొక యువతిని గాయపరచి యింటనుం డిన ఆస్తినంతను లూటీగొట్టి వెడలిపోయిరి. వా రందరు ఆఫ్రిడీ తెగవారే నట.

ముసల్మాను విదుషీమణి
2 గురు బిడ్డలతల్లి
బీ. ఏ. బిరుదము పొందెను

కలకత్తా నివాసులగు ఇక్బాలున్నిసా బేగము గారు మైసూరు విశ్వ విద్యాలయము నందు బీ. ఏ. బిరుదమును గ్రహించిరి. ఈమెను రాష్ట్ర ములో పోలీసు సూపరింటెం డెంటు గా పని చేసిన ఫిరంగము లీమిరొము యున్న సులా మ హెడ్డీను భానుగారి కుమార్తె యీమె.

౧౯౩౦ సం॥ రములో యీమె వివాహము జరిగెను. మైసూరు రాష్ట్ర పబ్లిక వర్క్సు శాఖలో పనిచేయు చున్న యూనీ. సీ. హాసెను గారికిచ్చి వివాహము చేయబడెను. వివాహమైన పిమ్మట యీమె చదువు ప్రారంభించెను ఈమె తన సంసారాగారము ప్రకారము భార్యా లోనుండియు తనకు కలుగుచున్న సంతానమును పెంచి పోషించు కొనుచు సంసార భారమును వహించుచు విద్యాభ్యాసము యుద్యోగము సంపాదించి పనిచేసెను. ఆమె ౧౯౩౪ సంవత్సరము లో యూనివర్సిటీ ప్రవేశ పరీక్షయందు తీర్ణ యాయెను అప్పుడు బీ.ఏ. బిరుదమును గడిం చెను

ముసల్మానుల యందు బీ. ఏ. పట్టబిరుదమును సంపాదించిన నారీరత్న మీమెయే కావచ్చు. ఈమె విద్యాకృషి యందలి ప్రాశస్త్య ప్రభావ మేమనగా యీమె 2 గురు బిడ్డల తల్లియై యుండియు పట్టుదలతో విద్యాభ్యాసము చేయగలిగెను. ఈమె జ్యేష్ఠపుత్రుడు ఇంటర్మీడియేటు తరగతిలో చదువు చున్నాడు, న్యూ... పైనలు పరీక్షయందు మొదటి తరగతి లో ఉత్తీర్ణుడయ్యెను.

స్థానిక వార్తలు

ఆదిలాబాదు పోలీసు ఇన్స్పెక్టరుగారగు మోహ ద్దీనుగారు ౧౯వ జూలై నుండి యుద్యోగమునుం డి విరమించుకొను చున్నారు.

వ్రతపర్తి గారు సికింద్రాబాదు ఇన్స్పెక్ట రుగా నియమింప బడుదురు.

రాష్ట్రము యందలి ఆర్యా...కేశాల సమస్తానికి ఆర్యా... రీ శాస్త్రమును బోధించుటకై నగరములో నొక తరగతి యేర్పాటు చేసినారు. ఈ తరగ తులలో ఆర్యా...రీ యుద్యోగులు ఉత్తీర్ణులు కాక న్న వారికి జీతనములు హెచ్చింపబడవు.

శాంతేను ఉద్యోగులగు పయ్యదు అహ్మదు రజ్వీగారు బగ్దాదుకు ప్రయాణమై పోయిరి.

కృష్ణ దొరవారి కుమారుడు డిచిపల్లిలో ఆక స్మికముగా చని పోయెను.

స్త్రీ బాలికా పాఠశాల ౧౯వ తేదీనాడు తెరచును. పిల్లలకు మరాటీభాషయు, హొటా రు బండియు ఉచితముగా యేర్పాటు చేసినారు.

జిల్లా జిల్లా నాజముగా నుండిన కురుబుద్దీన్ గారి ముస్తయి గౌడుకులకు ఒకలిన్లకు నెలకు ౧౫ రూపాయలకు ప్రతి నగరానికి ౭రూపాయలు అటిపిల్లకు విద్యార్థి వేతనము లిచ్చునట్లు ఏర్పా టు చేసినారని తెలియుచు సంతోషించు చున్నాము.

వైద్యశాలలో కొలాదుల దుర్గా అను హాస్పిటలునకు కూడ నెల ౩౦ రూపాయల విద్యార్థి వేతన మిచ్చుచున్నట్లు కూడ సంతో షించినాము

నిజాంకాలేజి మహమ్మదీయ హాస్టల్ విద్యార్థులకు మన ప్రభుత్వమువారు ౧౫౦౦౦ రూపాయలు దానముచేసి తమ మహమ్మదీయ విద్యా ప్రియత్వము వెల్లడించినారు.

నిజాము యూనివర్సిటీ కాలేజీ తెలుగు లో ౩౫౦ నుండి ౧౧౦౦ రూ॥ వరకు గ్రేడు ఇచ్చి యున్నారు.

హాంకీ అను వారికి ఇన్స్పెక్టరెప్స అధి కారిగా ౫౦౦ నుండి ౧౨౦౦ గ్రేడుపై నౌకరి యిచ్చినారు.

కర్నూలు దగ్గఱ తుంగ భద్రానది కొనకట్ట కట్టుటలో ఆలోచన జరిగినది. ఆనకట్ట కట్టిన మెగిరాయిలో కొంతభాగమును పెట్టవలసి కలుగును. ఆ సందర్భమున మన ప్రభుత్వమువా రికి ఉత్తర ప్రత్యుత్తరములు జరుగు చున్నవి.

సికింద్రాబాదు కంటోన్మెంటువారు ఈ క్రింది స్థలములలో ఆరోగ్యపత్యామలు లిచ్చిం చినారు.

కల్వకూరు తహసీల్దారుగారు కలరాతో మొన్న చనిపోయిరి.

ప్రస్తుత రాజకీయస్థితి

రాజప్రతినిధిగారికి
భారత వాణిజ్య పారిశ్రామిక సంఘమువారి సమిష్టివిజ్ఞాపన

ఈ విజ్ఞప్తిలోని ముఖ్యవిషయములు

అధినివేశ స్వాతంత్ర్యము నొసగుటనుగూర్చి బ్రిటిష్ ప్రభుత్వమువారు నిర్ధారణముగా వెంటనే ఒక ప్రకటన చేయవలెను. రవుండు టేబిల్ సభకు గాంధి మహాత్ముని ఆహ్వానింప వలెను. ఆస్ట్రేలియా, కెనడా మున్నగు అధినివేశములు ఇప్పుడు, ఎట్టి స్వాతంత్ర్యము ననుభవించుచున్నవో అట్టి స్వాతంత్ర్యమునే భారత దేశముకూడ అనుభవింప గలదని పూచీనిచ్చుటకు తగిన విధానమును ఈ రవుండు టేబిల్ సభలో సిద్ధపరుప వలెను అనునదియే యీ ప్రకటనలోని సారాంశము.

ప్రకటనలోని వివరములు
ఈ ప్రకటనను వీరు రాజప్రతినిధికి పంపిరి

"ప్రస్తుత మున్న భారతదేశ స్థితినిగూర్చి వెంటనే తగిన చర్యను అనుకూలమగు రీతిని జరుపనిచో ప్రబలమగు అనర్థములు కలుగ గలవని మేము తలంచుచున్నాము. భారతదేశమునకు మేలు చేయవలెనని మీరు మనఃపూర్వకముగా కోరుచున్నందులకును, భారత దేశము మీద మీరు అత్యధిక శ్రద్ధ జూపుచున్నందుకును, భారత దేశము నందలి వర్తక సంఘముల పక్షమున దీనినిగూర్చిన సంతకములు చేసిన మేము మా కృతజ్ఞతను విన్నవించుచున్నాము. కావున యీ మా విజ్ఞప్తిని మీరు అన్యథా భావింపరనియును, సరియైన రీతినే ఆలోచించి దీనికి తగిన ఫలితమునే సమకూర్తురనియును మాకు గట్టి నమ్మకము కలదు

సైమన్ కమిషనును ఏర్పరచినది మొదలు నేటివరకును జరిగిన విషయములను సరిగా తెలియ జేయుటకు వాటి నన్నిటిని వరుస ప్రకారము వివరించు టవసరమగుచున్నది. సైమన్ సంఘమును భారత దేశమునందలి అన్ని పక్షముల వారును బహిష్కరించి యుండుటచేత ఆ సంఘమునుగూర్చి మేము ప్రత్యేకముగా ఏమియును వ్రాయ నవసరము లేదుగాన రామ్సే మాక్డనాల్డుగారి ఉపన్యాసమునే మేము ప్రధానాంశముగా స్వీకరించుచున్నాము

[౧] "రానున్న కొద్ది నెలలలోనే భారతదేశము ఒకక్రొత్త అధినివేశము కాగలదు" అని తెలుపుచు రామ్సే మెక్డనాల్డుగారు చేసిన ఉపన్యాసము.

(౨) ౧౯౨౯ నవంబరు ౧వ తేదిని మీరు చేసిన ప్రకటన.

(౩) ౧౯౨౯ నవంబరు ౨వ తేదిన భారత నాయకులు డిల్లీలో చేసిన ప్రకటనము

[౪] పార్లమెంటులో [illegible] ఉపన్యాసము "ఇప్పుడు భారతదేశమున అధినివేశ ప్రభుత్వము అమలు జరుపుచునే యున్నది" అని ౧౯౨౯ డిశంబరు ౧౬వ తేదిన [illegible] ఉపన్యాసము.

[౫] లాహోరులో కాంగ్రెసు మహాసభ జరుగుటకు ముందు ౧౯౨౯ డిశంబరు ౨౩ వ తేదిని డిల్లీలో గాంధీజీ మీతో సంప్రదించుట అది విఫలమగుట

[౬] ౧౯౩౦ జనవరి ౨౫ తేదిని [illegible] ప్రభువు చేసిన ఉపన్యాసము.

[౭] "అతిశయము ఇట్టిదని నిరూపించుట లేదు. దానిని బడయ గలుగుట లేదు. అతిశయమును నిరూపించినంత మాత్రమున అది లభించుట కష్టము" అని ౧౯౩౦ జనవరి ౨వ తేదిన మీరు భారత శాసన సభలో ఒసంగిన ఉపన్యాసము.

[౮] ౧౯౨౯ జనవరి ౩౧ తేదిని గాంధిమహాత్ముడు కోరిన ౧౧ విషయములు.

[౯] గాంధిమహాత్ముడు ఉప్పు సత్యాగ్రహమును ప్రారంభింపక మునుపే ౧౯౩౦ మార్చి ౨ వ తేదిన మీకు వ్రాసిన లేఖ

ఈ పై విషయములనన్నిటిని వరుసగా పరిశీలించినచో యీ మార్పు క్రమాభివృద్ధిగా కలుగనుండెనని స్పష్టముగాక మానదు. మాక్డనాల్డుగారు మొదటి ఉపన్యాసము చెప్పినప్పుడు అతడు ప్రధాన మంత్రిగా నుండకపోయినను ఆ ఉపన్యాసము వలన భారత దేశీయుల హృదయములలో ఆశా కిరణము ప్రసరించినదనుట నిశ్చయము. అది అటుల కలుగక తప్పదు. కార్మిక పక్షమువారు త్వరలోనే బ్రిటిష్ దేశమున ప్రభుత్వాధికారమును వహింతురనియు, కార్మిక ప్రభుత్వ మేర్పడిన పిమ్మట భారత స్వరాజ్య సమస్యను వారు సానుభూతితో పరిష్కరింతురనియును, భారతదేశీయులందరును భావించిరి. అటుల వారు భావించుటకు తగిన కారణములు కలవు. కావున మాక్డనాల్డుగారి ఉపన్యాసము భారతీయులకు చాల ముఖ్యమైనదిగా నుండెను. కావున కార్మిక ప్రభుత్వ మేర్పడిన వెంటనే భారతీయులు స్వరాజ్యమును గూర్చి మిక్కిలి హెచ్చుగా ఆలోచింప సాగిరి. కార్మిక ప్రభుత్వము వారు యీ సారియైనను వారు చేసిన వాగ్దానము నెరవేర్చెదరో లేదో అని ఎల్లవారు ప్రశ్నింపసాగిరి. ఇంతకు పూర్వము వారు చేసిన వాగ్దానములను పెక్కుసార్లు వారు వంచనపరచి యుండుటచే కార్మిక ప్రభుత్వము వల్లకూడ భారతీయులు గట్టి నమ్మకము నుంచజాలక పోయిరి. అట్టి సందిగ్ధ స్థితిలోనే మీరు ౧_౧౧_౧౯౨౯ తేదిన ప్రకటనము చేసిరి. ఆ ప్రకటనము చాల విషయములలో సంశయాస్పదముగనే యుండెను. కొన చాలమందికి పూర్వానుభవములబట్టి దానియందెట్టి నమ్మకమును కలుగ లేదు గాని మెజారిటీమీద దేశీయులందరును మీ ప్రకటనమును మనఃపూర్వకముగా [illegible] చిరి.

దేశీయులు మీ ప్రకటన నామోదించుట

జాతీయ వాదుల పక్షమున గాంధి మహాత్ముడును జవహర్లాల్ నెహ్రూగారును, [illegible] పక్షమున, వి. ఎ. శ్రీనివాసశాస్త్రి, సర్ తేజబహదూర్ సప్రూగారును కూడ డిల్లీలో చేయబడిన ప్రకటనముమీద సంతకము చేసిరి. ఈ విధముగా అన్ని పక్షములవారును ఆ ప్రకటనమునైన సంతకములు చేసియుండినను మీరు చేసిన ప్రకటనము నిర్ధారణగా లేదని దేశీయులు విమర్శింపక పోలేదు. అందులో ముఖ్యముగా అధినివేశ స్వాతంత్ర్యమును గూర్చి మీరు నిశ్చయముగా తెలిపియుండ లేదు. రవుండు టేబిలు సభలో జరుగు పనిని గూర్చి మీరు స్పష్టపరచి యుండలేదు. భారత దేశమునకు, ఎప్పుడు ఎటుల అధినివేశ స్వాతంత్ర్యము నియ్యవలెనని ఇప్పుడు చర్చించుటకు కాలాతీతమైనదని భారత నాయకులు భావించుటయే, ప్రస్తుతస్థితియందలి ప్రధానాంశము. అధినివేశ స్వాతంత్ర్యము భారత దేశమునకు వెంటనే యొసగుట ఎటులను విషయము నిర్ధారణమైననేగాని బ్రిటిష్ భారత దేశముల వారికి గౌరవ ప్రదమైన సమాధానము కలుగనేరదని భారత దేశమునందున్న రాజకీయ పక్షములన్నియు ఏకగ్రీవముగా తెల్పియున్నారు

కావుననే డిల్లీలో నాయకులు చేసిన ప్రకటనమందు కొన్ని అంశములు స్పష్టముగా తెలుపబడినవి

భారత సమస్యను నిజముగా పరిష్కరింపవలెననియే, బ్రిటిష్ ప్రభుత్వమువారు కోరుచున్న యెడల డిల్లీ నాయకుల ప్రకటనలోని విషయములను వారు ముఖ్యముగా నెరవేర్పవలసి యుండెను.

ఈ తరుణము నందే లండను నగరమునందు పార్లమెంటు సభలో ఒక ముఖ్యమైన చర్చ జరిగినది. మీరు చేసిన ప్రకటనలో కొన్ని యంశములు సందిగ్ధముగా నుండుటచే వానిని స్పష్టపరుప వలెనని లాయడ్ జార్జిగారు ఇండియా మంత్రి బెన్ గారిని కోరిరి. రాజప్రతినిధి ప్రకటనకు భారత నాయకులు చేసిన వ్యాఖ్యానము సరియైనదేనా? అని [illegible] గారు అడిగిరి. బెన్ గారు తగిన సమాధానమియ్యలేదు. కావున ఆ చర్చ వలన యీ సంశయము కొంచమైనను తొలగలేదు. ఆసభలో బెన్ గారు చేసిన ప్రతిపాదనము భారతీయుల ఆశలను చాల వరకు బలహీనపరచి యుండినను, యీ సంశయములను వెంటనే తొలగింపవలెనని కూడ ఎల్లవారును కోరసాగిరి. వెంటనే అధినివేశ స్వాతంత్ర్యము నియ్యవలెనని భారతీయులు కోరుచుండిరి. అట్టి ఉద్దేశముతోనే మీరు 1_11_29 తేదీన ప్రకటన చేసి యుండిరని భావించి అన్ని పక్షములవారు మీ ప్రకటన [illegible] యీ సంశయములను తొలగించుటకే గాంధి మహాత్ముడు దీనిని గూర్చి మీతో స్వయముగా సంభాషించెను. గాంధీజీకిని మీకును జరిగిన సంభాషణలో గాంధీజీ కోరిన రీతిని నిర్ధారణగా తెలుప నవకాశంబు లేదని మీరు స్పష్టపరచితిరి. ప్రస్తుతస్థితిలో గాంధీజీ కోరిన షరతులను నెరవేర్చుట కవకాశము లేదని మీరు భావించి యుండవచ్చును.

అటుల నిర్ధారణగా తెలుపుటకు చట్ట సంబంధములగు నిర్బంధము లెట్టివైన నుండినను వానిని అతిక్రమించుటకు ప్రభుత్వము వారికి కొంచమైన నవకాశము లేదని మేము నమ్మజాలము. మరియును అధినివేశ స్వాతంత్ర్యము భారతదేశమునందు ఏదివరకే అమలులో నున్నది అని బెన్ గారు నుడివిన వాక్యమును వ్యాఖ్యానము వలన క్రియారూపముగను రూఢిపరచుట [illegible] చేయుట గౌరవమునకు సాధ్యపడ దని కూడ మేము నమ్మజాలము. అట్లు పిమ్మట ౬ తేదిన నిశ్చయించబడినట్లే గౌరవనీయులైన [illegible] రాజవ్యాఖ్యానములను వెల్లడించినదియును స్పష్టముగునునే యున్నది. "సైమన్" సంఘమువారి నివేదిక యింతవరకు ప్రకటింపబడలేదు. [illegible] మీరు వాగ్దానము చేసిన [illegible] అభిప్రాయముతో అనుమతించుట గాంధీజీ నియమించిన ౧౧ షరతులను కోరుట.

మహాత్ముని ౧౧ షరతులు

౧. మద్యపాన నిర్మూలనము

౨. మారక ప్రకటనము ౧ష. ౪ పెన్సులకు తగ్గించుట.

౩. భూమిశిస్తులో కనీసము సగమునకు తగ్గించుట, దానిని శాసనసభల పరిశీలనకు లోబరచుట

౪. ఉప్పుపన్నును రద్దుచేయుట.

౫. సైనికవ్యయమును కనీసము ౫౦ శాతము తగ్గించుట.

౬. తగ్గింపు చేయుటవలన ఆదాయము తక్కువయగుటకు గాన దానికనుగుణముగా మిక్కిలి పెద్దజీతములను పుచ్చుకొనుచుండు ఉద్యోగుల జీతములలో కనీసము ౫౦ శాతమునకు తక్కువగాకుండ తగ్గించుట. విదేశ వస్త్రములపై పన్ను వేయుట

౭. కోస్టల్ ట్రాఫిక్ రిజర్వేషను బిల్లు నామోదించుట.

౮. హత్యానేరములకు శిక్షింపబడినవారలను తప్ప తక్కిన రాజకీయ ఖైదీల నందరిని విడుదల చేయుట

౯. ప్రస్తుతము అమలులోనున్న రాజకీయ కేసుల నన్నిటిని ఉపసంహరించుకొనుట. ౧౨౪ [ఏ] సెక్షన్ ౧౮౧౮ ౩ రెగ్యులేషన్ మున్నగు శాసనములను రద్దుచేయుట, ప్రవాసమున నున్న భారతీయు లందరును మరల స్వదేశమునకు రానిచ్చుట కనుమతి నిచ్చుట.

౧౦. పోలీసు సి. ఐ. డి. శాఖను తీసివేయుట, ఆశాఖను శాసనసభల పరిశీలనక్రింద చేర్చుట

౧౧. స్వరక్షణముకొరకు ఆయుధములు ధరించుటకు లైసెన్సులనిచ్చుట. దానినిగూడ శాసనసభల పరిశీలనక్రింద చేర్చుట.

ఈ విషయములు మిక్కిలి సులభములు వరకేమైనను భారతదేశమునకు మిక్కిలి ప్రధానమయినవిగ నున్నవి గాన, [illegible] రాజప్రతినిధి గారు నెరవేర్చుటకో యుక్తమైనవి [illegible] సత్యాగ్రహమును గూర్చిన ప్రస్తావనయే అతని [illegible] సభలో [illegible] భారతీయులకు తమ కోరికలను అభిప్రాయములను స్పష్టముగా తెలుపుటకు సంపూర్ణ స్వాతంత్ర్యముండునో అట్టి సభలో కాంగ్రెసు ప్రతినిధులు పాల్గొనుటకు కూడ ఎట్టి అభ్యంతరముండదు. * * * ఈ విషయములలో ముఖ్యమైన వానిని కొన్నిటినైన ప్రస్తుతము నెరవేర్చి తక్కిన వాటిని సాధ్యమయినంత శీఘ్రకాలములో నెరవేర్చెదమని వారు వాగ్దానము చేసిననుకూడ రవుండు టేబిల్ సభలో పాల్గొనుటను గూర్చి ఆలోచించుటకు నేను [illegible] అని గాంధి మహాత్ముడు "యంగ్ ఇండియా" పత్రికలో ౨ సంచికలలో వ్రాసియుండెను. మహాత్ముడు కోరిన యీ యంశము లన్నియు న్యాయసమ్మతములే యని అంగీకరింపక తప్పదు. ఇవి యన్నియు క్రొత్త విషయములు కావు, భారత పితామహుడైన దాదాభాయి నౌరోజీ కాలమునందియు కూడ యివన్నియు వచ్చుచునే యున్నవి.

శాసనసభలో ఈ విషయములను గూర్చి శాసన సభలలోను, దేశము నందుకూడ నిరంతరమును చర్చ జరుగుచునే యుండెను. ప్రజలు తమ అభిప్రాయములను వెల్లడించుచునే యుండిరి. కావున వీనిని నెరవేర్చుటలో ఎట్టి కష్టములు

కష్టపడెను. కాని దురదృష్టవశమున దొరతనమువారు అటుల చేయుట కంగీకరింప లేదు. ఈ లోపలను స్వాయత్తమైనదే యయినను కాలోచితమైన లేదు. భారత దేశమునందు అధినివేశ స్వపరిపాలనము యిదివరకే అమలులోనున్నదను నిషయమునందు ప్రజలకు గట్టి నమ్మకము కలుగుటకు తగినరీతిని దొరతనమువారు పనిచేయక పోవుటయేగాక ప్రజల అభిప్రాయములకు కేవలము విరుద్ధముగురీతినే దొరతనమువారు పనిచేయుచున్నారని ప్రజలు పూర్తిగా నమ్ముటకు తగిన రీతినే వారు వ్యవహరింప సాగిరి. భారత శాసన సభలో మెరాబుఖనిక ఉపన్యాసము వలనను అంగ్లదేశమున రసల్ ప్రభువొసంగిన ఉపన్యాసము వలనను రవుండు టేబిల్ సభయైనను భారతీయులు పెట్టుకొనిన ఆశ కేవలము నిరాధారమే అని పూర్తిగా విశదమయినది.

ప్రభుత్వమువారి నూతన దృక్పథము

ప్రభుత్వము వారి నూతన దృక్పథము వలన ౧౯౨ యువకులు రామానంద ఛటర్జీను బాసు చంద్రబోసు గార్ల నరెస్టు చేయుట మొదటి విదర్శనములు ఏర్పడినవి. ఢిల్లీ నాయకుల ప్రకటనను మొదట నిరసించినవారు గూడ పిమ్మట దాని నామోదింప సాగిరి. 1–11–20 న తేదిన మీరు చేసిన ప్రకటనను గూర్చి సంకోచించుటకు అంతవరకు వెనుదీయుచున్న వారుగూడ యిప్పుడు పూర్తిగా సంకోచింప సాగిరి.

ఎటులైనను రవుండు టేబిల్ సభను వెళ్లుటయే మంచిదని భావించుచున్న వారందరికిని గూడ టారిఫ్ బిలు పరిష్కారముతో అన్ని సంశయములను తీరిపోయినవి. ఆశయే నిరాశము లేదు, దానిని బడయుట లేదు, అను నిశ్చయము అందరికిని గూడ బాగుగా విదితమైనది. సాధ్యమైనంత త్వరలో భారత దేశమునకు అధినివేశ స్వాతంత్ర్యము నొసంగుటయే బ్రిటిష్ దొరతనమువారి నిశ్చయాభిప్రాయమైనచో 11 అంశములలో కొన్నిటి నైన నెరవేర్చుటకు వారేల వెనుదీయవలెను అని ఎల్లవారును ప్రశ్నింప సాగిరి. భారత దేశమునకు వారు నిజముగా అధినివేశ పరిపాలనమునే యియ్యదలచిన గాంధిజీ కోరిన 11 అంశములను అంగీకరించుటకును నిరస్కరించుటకును భారత స్వరాజ్య ప్రభుత్వము వారి సంపూర్ణ స్వాతంత్ర్య మేర్పడునను అట్టిచో మా అంశములను నెరవేర్చుటకు దొరతనము వారేల సంకోచింప వలెను, అధినివేశ స్వాతంత్ర్య కట్టుబడి నిజమైన అర్థమును మేము గ్రహించినంత వరకు ఆ స్వపరిపాలనము వలన నిట్టి హక్కులే కలుగవలసి యున్నవి. కావున ప్రభుత్వ ప్రకటనము కల్ల వాగ్దానమే కొనిదెమ్మనలవారిలు వెనుదీయుట కదే కారణము కవచమని అని ప్రజలు తలంప సాగిరి.

బ్రిటిష్ దొరతనమువారు మనకు అధినివేశ స్వాతంత్ర్యము నియ్యదలచు కొనలేదు. అది యిప్పుడు మనకు లభింపదు, అది 1, 2 శతాబ్దములకు అవలనైన లభించునో లేదో తెలియదు. అని సామాన్య ప్రజలకును స్పష్టముగా తెలిసిపోయెను.

ఇట్టి నిరాధారపు వాగ్దానముల నమ్మి యుండుటకు యింగితము కలవారెవ్వరును సమ్మతింపజాలరు.

స్వరాజ్యము బడయుటకు సత్యాగ్రహమొక్కటియే సాధనమని నాయకులు నిశ్చయించిరి. దాని స్వరూపము మాత్రమే నిర్ణయింపవలసి యుండెను. అమా సత్యాగ్రహము ప్రారంభింపు దగునని గాంధి మహాత్ముడు నిశ్చయించెను. దేశీయులలో కొన్ని పక్షముల వారు స్వయముగా యీ సత్యాగ్రహమునందు పాల్గొనజాలక పోయినను, దీనియందు సంపూర్ణముగు సానుభూతినే కలిగియున్నారు. ఇటీవల ప్రస్తుతము దేశమునందుగల నాయకులలో జాతీయపు నాయకులు కాని వారందరును గూడ, అనగా ఏదో ఒక పక్షమువారి అభిప్రాయమునకు కట్టుబడి నాయకులనగు వారందరును గూడ యీ ఉద్యమమున కనుకూలురై యున్నారు. అట్టి వారిలో సత్యాగ్రహమునకు ప్రతికూలురై యొక్కరును లేరు.

శాసనములకు తిరస్కరింప వలెనని భారతీయులేల కోరవలెను? అను ప్రశ్న కలుగుట సహజము. లాఠీల దెబ్బలు తినవలెయు ననియు, కారాగృహమునందు కష్టములు ననుభవింపవలెననియు, వినోదము కొఱకు కోరువారెవ్వరైన నుందురా, అట్టివారెవ్వరు నుండరు, భారతీయులకు గత్యంతరము లేకపోవుటను వలననే వారు సత్యాగ్రహము నవలంబింప వలసి వచ్చెను. మిక్కిలి పట్టుదలగల మితవాదు లైనను ప్రభుత్వమువారికి సహాయము చేయుటకు యిప్పుడు అవకాశము కొంచమైన అవకాశము కలుగకుండ పోవుటకు దొరతనమువారే బాధ్యులు. దొరతనమునందు ప్రజలకు నమ్మకము పూర్తిగా తొలగినది. బ్రిటిష్ దేశమునందు గల రాజకీయ పక్షములపై భారతీయులకుగల ఆశ నమ్మకము ఇప్పుడు మరింత ప్రబలమైనది.

రవుండు టేబిల్ సభ

రవుండు టేబిల్ సభ జరుగును. భారతదేశము నందన్ని పక్షములవారు రావలెనని దొరతనమువారిప్పటికిని తెలుపుచునే యున్నారు. ఆ రవుండు టేబిల్ సభవారు యే విషయమును గూర్చి చర్చించెదరో వారు చేయవలసిన పని యెట్టిదనో యెవ్వరికిని తెలియదు.

ఆ సభకు వెళ్లిన భారతీయులు తమ అభిప్రాయములను తెల్పుటతోనే మిన్నకుండ వలెనా? లేక పరిపాలనా విధానమును నిర్ణయించుటలో గూడ వీరు పాల్గొనుట కవకాశ ముండునా? ఆ సభలో అధినివేశ స్వాతంత్ర్య విధానము నిర్ణయింపబడునా, అటుల నిర్ణయింపబడినచో దానిని గూర్చి అటు పిమ్మట బ్రిటిష్ మంత్రివర్గమువారి సభలోను, పార్లమెంటు సభలోను చర్చ జరుగునా? అను విషయములను గూర్చి ఎవరికిని తెలియదు అంతయు అగోచరముగనే యున్నది. నిజమునకు విచారించగా రవుండు టేబిల్ సభలో చాల ముఖ్యమైన విషయములను చర్చింప బడును ఆ సభకు భారతీయు లందరు రావలెనని పిలుపబడిరి. మీరు తెల్పు చున్నారు భారతీయుల పక్షమున ఆ సభలో అహమ్మదు అని నిలుకబడి మాటలాడ గలిగిన ఏకైక నాయకుడు కారాగృహమున బంధింపబడి యుండగానే ఇది అంతయు జరుపబడు చున్నది. గాంధిజీ సూచించిన యంశములకు తగిన సమాధాన మియ్యబడనే లేదు. గాంధిజీ కోరిన కోరికలే యుక్తయుక్తముగా యున్నవని ప్రజ లందరును గూడ యిప్పటికిని భావించు చున్నారు. కావున యీ రవుండు టేబిల్ సభను గూర్చి యింకను యెక్కువ వివరములను మీరు తెలుపవలసి యున్నది. ఆ సభలో అధినివేశ స్వాతంత్ర్య విధానము స్థిర పడునా లేదా అను విషయమును మీరు వెంటనే స్పష్టముగా తెలుపవలసి యున్నది. అటుల మీరు తెలిపినచో ఆ సభకు పోవలెనని యిప్పుడు నిర్ణయించిన పక్షములవారు మాత్రమే ప్రవరాలోచన చేయుటకు అవకాశము కలుగగలదు. ఆ సభలో భారతీయులు తమ అభిప్రాయములను తెల్పుట తప్ప చేయదగినది మరియేమియు లేదు. భారతీయులు ఆ సభలో తెలిపిన అభిప్రాయములను బట్టి అటు పిమ్మట బ్రిటిష్ దొరతనమువారు తమకు తోచినట్లు పరిష్కరించెదరు" అనియే నిర్ధారణ చేయబడినచో ఆ విషయమునైన మీరిప్పుడే స్పష్టముగా చెప్పవలసి యున్నది. భారత బ్రిటిష్ దేశములకు సఖ్యము తొలగిపోవ మంచిదైన మీరు కోరు నెడల రవుండు టేబిల్ సభలో చర్చింపబడు నట్టి విషయము అను భారతదేశమునకు స్వపరిపాలన నిచ్చుటకు చేయబడిన కాల నిర్ణయమును మీరు స్పష్టముగా తెలుపవలసి యున్నది. రవుండు టేబిల్ సభకు గాంధిజీ చూపించిన ఏ సమస్యయును యింక పరిష్కరింపబడ కోలేదు. అని మేము మీకు విస్పష్టముగా తెలియజేయు చున్నాము. బంధితుడైన గాంధి మహాత్ముడు రౌండు టేబిల్ సభకు పిమ్మటనైనా లేక ఆ సభలో చేయబడిన పరిష్కారముల నాతడు అంగీకరించకయే జరుగవలెను ఆ సభలో జరిగిన పరిష్కారములు భారత దేశమునకు ఎంత మాత్ర ము సంతృప్తి నిడ కలిగించజాలవు" అను తీర్మానము 26–1–1930 న జరిగిన ఫెడరేషన్ సభలో ఆమోదింపబడెను. ఇట్టి యుదిరమే భారత వాణిజ్య సంఘమువారి అభిప్రాయమని మీకు తెలియజేయు చున్నాము గావున వెంటనే రవుండు టేబిల్ సభకు గాంధి మహాత్మునాహ్వానించుచు బ్రిటిష్ భారత ప్రభుత్వముల పక్షమున నిర్ధారణగా మీరొక ప్రకటన గావింప వలెను. అధినివేశ స్వాతంత్ర్యమును గూర్చిన విధానము ఆ సభలో స్థిర పరుపబడునని మీరు స్పష్టముగా తెలుపవలెను. నేడు ఆస్ట్రేలియా, కెనడా దేశములు ఎట్టి స్వాతంత్ర్యము ననుభవించు చున్నవో అట్టి స్వాతంత్ర్యమునే భారత దేశము గూడ బడయగలదని మీరు వెల్లడింపవలెను. మీరట్టి ప్రకటనను జేసినచో యీ సత్యాగ్రహ సమరము విరమింప బడును, గాంధి మహాత్ముడు గూడ మీతో ద్పృవగలడు అటుల మీరిప్పుడు చెయుని యెడల యినిదటు మీరు చేసిన వాగ్దానము లన్నియును మిథ్యా వాగ్దానములనియే భావించవలసి వచ్చును. భారతీయులకు మరికొన్ని సదుపాయములను మాత్రమే కలిగించి వారి సహకారమును మీరు పొందు యత్నించుచున్నారని గూడ యూహింపవలసి యుండును ఇదియే దొరతనమువారి అభిప్రాయమై యుండునని మేము నమ్మజాలముగాని ఒకవేళ ప్రభుత్వాభిప్రాయ మిదియే యైన యెడల యిది కేవలము తప్పు దారి యనియును యిది కొనసాగదనియును మేము మీకుచెప్పుట మాకు విధియై యున్నది. భారత దేశమునందు ప్రజలలో ఎన్ని అంతఃకలహములున్నను అధినివేశ స్వపరిపాలనము అను పదమునకు సరియైన అర్థము ప్రకారము గల స్వాతంత్ర్యమునే భారత దేశమునందు వెంటనే ఏర్పరుప వలెనని దేశీయులందరును అన్ని పక్షములవారు గూడ నిశ్చయముగా కోరుచున్నారని మీకు మేము పున నిర్ధారణగా తెలియజేయు చున్నాము ఇట్టి పూర్ణ స్వరాజ్యమును బడయుటకు దేశీయులెట్టి గొప్ప త్యాగమొనర్పవలసిన అది యల్పమేయగును. కావున ఎట్టి మహాత్యాగమునకైనను వెనుదీయరు. ఎటులైనను పూర్ణ స్వరాజ్యమును పొంద వలెనని ప్రజలు దీక్షబూని యున్నారు. కావున యీ యాశయమును సిద్ధింపు చేయుటకు దేశమునందు శాంతి చేకూర జాలదు.

శాంతముగను నిష్పాక్షికముగను ఆలోచింపవలెను

ప్రస్తుత స్థితిలో మీరు శాంతముగను నిష్పాక్షికముగ పరిశీలన చేయవలెను. తగిన పరిహారమేమి కర్తవ్యమని దూరదృష్టిగా ఆలోచింపజాలినవారు దొరతనమువారికి అరయుగా ఉపదేశించుచుందురు అట్టివారు భారత బ్రిటిష్ దేశములకు రెండింటికిని హితుడగు శ్రేయస్సులని మా అభిప్రాయము. గావున మీరు అట్టివారి సలహాల ననుసరింపవలెను. గాంధిజీని అరెస్టుచేసిన వెంటనే ఉద్యమము నశించునని తలంచెడివారు కొందరుగలరు. భారతదేశమంతా విద్యార్థులైనను, సామాన్య ప్రజలైనను ఎక్కువ పలుకుబడిని కల్గియుండుటలో గాంధిమహాత్ముని మించ జాలిన నాయకుడు మరెవ్వడును లేడనుట నిశ్చయమే. అకారణమువలనే గాంధిమహాత్ముని బోధనలు భారతీయుల హృదయములలో శిలాశాసనములుగా చిత్రింపబడినవి. కావున వారు సాధ్యమైనంత త్వరలో స్వరాజ్యమును బడయుటకు ఏదీక్షబూనియున్నారు. ఇందులకు తగినవాడనుడు గాంధిమహాత్ముడొక్కడే యని ప్రజలు దృఢవిశ్వాసమును కల్గియున్నారు. గాంధిమహాత్మునిచే ౧౯౨౧ లో ప్రారంభింపబడిన అసహాయోద్యమమునకును ౧౯౩౦ సంవత్సరములో ప్రారంభింపబడిన సత్యాగ్రహోద్యమమునకున్న భేదము లేకపోయినను ఏది ఏమైనా అప్పుడు అసహాయోద్యమము భారతదేశమందంతట జరుగుటవలన నిలిచిపోయినదే గాని గాంధిమహాత్ముని నిర్బంధించుటచే నిలిచిపోలేదు. చౌరీచౌరా మరణకాండము జరిగిన వెంటనే మహాత్ముడే దానిని నిల్పివేసెను. దానిని నిల్పివేసిన పిమ్మటనే మహాత్ముని నరెస్టుచేసిరి. అప్పుడు అసహాయోద్యమమును అకస్మికముగా నిలిపివేసినందులకు దేశీయులలో మిక్కిలి హెచ్చుమంది మహాత్ముని చాల తీవ్రముగా విమర్శించినమాట నిజమేగాని ఉద్యమము నిలుపవలెనని మహాత్ముడు చేసిన ఆజ్ఞను మాత్రము అప్పుడు అందరును గూడ శిరసావహించిరి. ౧౯౨౧ లో దేశమునందు వెనుకటికంటె ప్రజలలో రాజకీయ పరిజ్ఞానము చాల అధికమైనది. గౌరవప్రదముగ స్వరాజ్యసమస్య పరిష్కరింపబడువరకును, సత్యాగ్రహమును సాగింపక తప్పదని ప్రజలిప్పుడు దీక్షబూనిరి. కావున యీ ఉద్యమముప్పుడింతలో విరమింపబడుట యట్టి యవకాశమును కనుపింపదు. కావున యిప్పుడు దొరతనమువారికి రెండు మార్గములే కలవు. ఇప్పుడు జరుగుచున్నరీతిగనే కేవలము దమనము ప్రధానముగు పరిపాలనము సాగించుట యొకటి. ప్రజలను సమాధానపరచి పాలించుట రెండవది. ప్రజల సహ్నానుభూతియు, సహాయమును లేకుండ కేవలము బలబలమువలన దొరతనము వారు స్వల్పకాలము మాత్రమే పరిపాలింపగలుగుదురు. దీనివలన అపారమగు అనర్థము గూడ చేకూరగలదు. భారతదేశీయుల స్వపరిపాలనమును బడయుటకును, భారత–బ్రిటిష్ దేశముల కిరువురికిని లాభమును కలిగించుచుండుటకు తగిన శ్రేష్ఠమయిన పద్ధతి సమాధాన పద్ధతియే. కావున బ్రిటిష్ దేశపు రాజనీతిజ్ఞులు, ప్రస్తుతస్థితిలో నద్భుతము ధైర్యముతో పని చేయవలెను. ఈ విషయమున మీరు వారికి మార్గదర్శకులు కావలెను. భారతజాతీయ నాయకులతో నాలోచించి భారత బ్రిటిష్ దేశములకు రెంటికిని శాశ్వతమగు మేలు కలుగునటుల మీరు గౌరవప్రదముగా యీ సమరము ముగింపజేయవలెనని మేము మిమ్ము విన్నవించుచున్నాము.

విలేఖకులు కావలెను.

ప్రతితాలూకా నుండియు మా పత్రికకు వార్తలు పంపుటకై విలేఖకులు కావలయును. అభిలాష కలవారు మాకు తమ విలాసమును తెలుపగలరు

సంపాదకుడు
గోలకొండ పత్రిక

గోలకొండ పత్రిక

తూర్పు బజారు హైదరాబాదు దక్కన్.

సంవత్సరము చందా		రు.	౭—౦—౦
అర్థ	”	”	౩—౧౨—౦
విడి పత్రిక			౦—౧—౬

Printed and Published by G Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad, Dn. Editor K. Balakrishna Reddy.